APBIL/26/A4072.

# గోదావరి భవిష్యత్ వార్త
గోదావరి స్పెషల్ బులిటెన్
తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 55 | జూలై 17 బుధవారం 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.

## జగన్నాథ రథయాత్రలో పాల్గొననున్న సీఎం చంద్రబాబు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంకటపాలెంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే జగన్నాథ రథయాత్ర కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఇవాళ సాయంత్రం 4:50 గంటలకు ఆలయం వద్దకు సీఎం చేరుకోనున్నారు. అనంతరం సాయంత్రం 5:00 గంటలకు ప్రారంభమయ్యే జగన్నాథ రథయాత్రలో పాల్గొంటారు. పవిత్ర జగన్నాథ రథయాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక పూజలు చేయనున్నారు. జగన్నాథస్వామి, బలభద్ర స్వామి, సుభద్రాదేవి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని ప్రార్థించనున్నారు. ప్రతి ఏడాది భక్తిశ్రద్ధలతో నిర్వహించే జగన్నాథ రథయాత్రకు విశేష ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉంది. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుంటారు.

## 9వ తరగతిలో మూడో భాష వద్దు

9వ తరగతి విద్యార్థులకు మూడో భాషను తప్పనిసరి చేయడంపై సుప్రీంకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. బోర్డు పరీక్షలకు పునాది వేసే ఈ దశలో కొత్త భాషను ప్రవేశపెట్టడం విద్యార్థులపై అదనపు ఒత్తిడిని పెంచుతుందని వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో 9వ తరగతిలో మూడో భాషను ప్రవేశపెట్టవద్దని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది సీబీఎస్ఈ అమలు చేస్తున్న మూడు భాషల విధానాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. కొత్త భాషను నేర్చుకోవడం మంచిదేనని, అయితే బోర్డు పరీక్షలకు సన్నద్ధమయ్యే సమయంలో విద్యార్థులపై అదనపు భారం వేయడం సమంజసం కాదని అభిప్రాయపడింది.

## అమరావతి, హైదరాబాద్ లో హైటెక్ రైల్వేస్టేషన్లు

### - ప్రధాని మోదీ ప్రారంభం, ముహూర్తం..!!



అమరావతి.. హైదరాబాద్ కేంద్రంగా రీ డెవలప్‌మెంట్ చేసిన రైల్వే స్టేషన్ల ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. ప్రధాని మోదీ వీటిని ప్రారంభించనున్నారు. దేశవ్యాప్తంగా అమృత్ భారత్ పథకం కింద రీ డెవలప్‌మెంట్ చేసిన మొత్తం 75 రైల్వేస్టేషన్లను ప్రధాని ఒకేసారి వర్చువల్ పద్ధతిలో జాతికి అంకితం చేస్తారు. ఈ స్టేషన్లు పూర్తిగా హైటెక్ సదుపాయాలతో ఏయిర్ పోర్టు లుక్ లో తీర్చి దిద్దారు. ఏపీ, తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా తీర్చి దిద్దిన రైల్వే స్టేషన్లను ప్రధాని మోదీ ప్రారంభించేందుకు ముహూర్తం ఖరారైంది. హైదరాబాద్ లోని హైటెక్‌సిటీ రైల్వేస్టేషన్‌ను మొత్తం రూ.26 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి చేశారు. ఈ రైల్వే స్టేషన్ హైటెక్‌సిటీతో పాటు గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ ఐడీ కారిడార్‌కు దగ్గరగా ఉంది. దీంతో ప్రతి రోజూ వేలాదిమంది ఉద్యోగులు, ప్రయాణికు లు ఈ స్టేషన్ నుంచి రాకపోకల కొనసాగిస్తుండటంతో కీలకంగా మారింది. ప్రతి రోజూ ఏకంగా 62 ఎంఎంటీఎస్, సబర్బన్ రైళ్లు ఈ హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ నుంచి వెళుతుంటాయి. ఇప్పటికే స్టేషన్‌లో ఉన్న రెండు లిఫ్టులకు అదనంగా మరో రెండు లిఫ్టులు, ప్రధాన ప్రవేశద్వారం అభివృద్ధి, కొత్త ఓవర్ బ్రిడ్జి, వెయిటింగ్‌హాల్, కొత్తగా టాయిలెట్లు, కొత్త స్టేషన్ భవనం నిర్మించారు. హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు అవసరమైనా ఆధునిక సౌకర్యాలు కల్పించారు. అదే విధంగా జంట నగరాలతో పాటుగా తెలంగాణలోని మరి కొన్ని స్టేషన్లలో ఆధునీకరణ పనులు కొనసాగుతున్నాయి.

## టీఎంసీ, మమతా బెనర్జీకి షాక్.. రాజీమానా చేసిన ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ..



కోల్‌కతా: తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ)కి, ఆ పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీకి రాజ్యసభ ఎంపీ రుక్మిణి మల్లిక్ (కోయెల్ మల్లిక్) షాక్ ఇచ్చారు. టీఎంసీకి, రాజ్యసభ సభ్యత్వానికి రుక్మిణి మల్లిక్ గురువారం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్‌కు ఆమె సమర్పించారు. దీంతో రాజ్యసభ నుంచి వైదొలిగిన నాలుగో టీఎంసీ ఎంపీగా రుక్మిణి నిలిచారు. ఇప్పటికే ఆ పార్టీ నుంచి సుఖేందు శేఖర్ రాయ్, ప్రకాశ్ చిక్ బరైక్, సుష్మితా దేబ్ తమతమ రాజ్యసభ ఎంపీ పదవులకు రాజీనామా చేశారు. ఈ ఏడాది ఆరంభంలోనే రాజ్యసభకు రుక్మిణి మల్లిక్ ఎన్నికయ్యారు. టీఎంసీ 2026 ఫిబ్రవరి 27న రాజ్యసభ ఎన్నికలకు ఆమె అభ్యర్థిత్వాన్ని ప్రకటించింది. దీంతో ఏకగ్రీవంగా ఎన్నికై ఏప్రిల్ 6న రాజ్యసభ ఎంపీగా రుక్మిణి ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికైన వెంటనే టీఎంసీ, మమతా బెనర్జీకి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. బెంగాల్ ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం ఎంతో గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది ఓ కొత్త ప్రయాణానికి ఆరంభమని, ఉత్తమంగా పని చేసేందుకు ప్రయత్నిస్తానని రుక్మిణి చెప్పుకొచ్చారు. అయితే ఎంపీగా ఎన్నికై నాలుగు నెలలు గడవక ముందే తన పదవికి ఆమె రాజీనామా చేయడం సంచలనంగా మారింది. కాగా, రుక్మిణి మల్లిక్ రాజీనామాపై టీఎంసీ, మమతా బెనర్జీ ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటనా చేయలేదు.

## విమాన ప్రయాణికులపై భారం పడనివ్వబోం: రామ్మోహన్

ఢిల్లీ, : విమాన ప్రయాణికులను దోపిడీ చేసే స్థాయిలో ధరలు పెరిగితే కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని చర్యలు తీసుకుంటుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ప్రయాణికులపై భారం పడనివ్వబోమని పేర్కొన్నారు. గురువారం ఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ ఆధ్వర్యంలో ఉడాన్ 2.0 వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామ్మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉడాన్ 2.0తో మరో పదేళ్ల పాటు ప్రాంతీయ విమానయానానికి ప్రయోజనం కలుగుతోందని రామ్మోహన్ తెలిపారు. ప్రాంతీయ విమానయాన అనుసంధానాన్ని మరింత విస్తరించే లక్ష్యంతో కేంద్రప్రభుత్వం ఉడాన్ పథకాన్ని మరో పదేళ్ల పాటు పొడిగించిందని వెల్లడించారు. జులై 4వ తేదీన జోధ్‌పూర్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉడాన్ పథకాన్ని ప్రారంభించారని ప్రస్తావించారు. 1.66 కోట్ల మంది ప్రయాణికులు ఉడాన్ పథకం ద్వారా ప్రయోజనం పొందారని చెప్పుకొచ్చారు. రాబోయే పదేళ్లలో ఉడాన్ పథకాన్ని అమలు చేయడానికి కేంద్రం రూ. 29 వేల కోట్ల నిధులను కేటాయించిందని తెలిపారు. రాబోయే పదేళ్లలో 100 కొత్త విమానాశ్రయాలు, 200 కొత్త హెలిప్యాడ్‌లు ఏర్పాటు చేయాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని రామ్మోహన్ పేర్కొన్నారు.

# బీజేపీలో సడన్ ఛేంజ్..!!




ఏపీ రాజకీయాల్లో బీజేపీ వ్యవహారశైలి తీవ్ర చర్చనీయాంశం అవుతోంది. ప్రభుత్వంలో భాగమే అయినప్పటికీ కొన్ని విషయాల్లో అంటీముట్టనట్లు ఆ పార్టీ వ్యవహరిస్తోందని అభిప్రాయం నెలకొంది. గత రెండేళ్లుగా రాష్ట్ర బీజేపీ నేతల వైఖరిని చూస్తే ఇదే విషయం తెలుస్తుందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రధానమైన ప్రాజెక్టులు, కూటమి నేతలపై వచ్చే విమర్శలపై బీజేపీ నేతలు పట్టనట్లు వ్యవహరిస్తుండటం వల్ల రాష్ట్రంలో కూటమి అనగానే టీడీపీ, జనసేన పార్టీలే గుర్తుకు వచ్చేలా పరిస్థితి తయారైంది. ఇదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చుట్టూ రాజకీయం కేంద్రీకృతమవుతోంది. ఈ పరిస్థితుల్లో బీజేపీ భాగస్వామ్యానికి తగిన గుర్తింపు రావడం లేదని ఆ పార్టీలో అంతర్గత చర్చ జరుగుతోంది. దీంతో రాష్ట్ర నాయకత్వంలో కూడా కదలిక వచ్చిందని అంటున్నారు. పూరీ జగన్నాథ్ రథయాత్ర ప్రారంభం! ఎన్నికలకు ముందు కూటమిగా ఏర్పడిన మూడు పార్టీలు భవిష్యత్తులో కూడా మరో 15 ఏళ్లు కలిసి పనిచేస్తామని చెబుతున్నాయి. రాష్ట్రాభివృద్ధికి మూడు పార్టీలు కలిసిమెలిసి ఉండాలని నేతలు తరచూ ప్రకటనలు చేస్తున్నారు. అయితే ఈ విషయంలో బీజేపీ నుంచి పెద్దగా సౌండ్ వినిపించడం లేదనే అభిప్రాయం ఉంది. రాష్ట్రంలో ముఖ్యమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టే సమయంలో టీడీపీ, జనసేనతో పాటు బీజేపీని భాగస్వామ్యం చేస్తున్నారు. అయితే ఆయా పథకాలు, పనులను ఓన్ చేసుకోవడంలో బీజేపీ వెనకబడిందనే అభిప్రాయమే ఎక్కువ నెలకొంది. కూటమిలో ప్రధానంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ యాక్టివ్ గా పనిచేస్తూ ప్రతి పథకం, ప్రాజెక్టుపై తరచూ మాట్లాడుతూ తమ ప్రభుత్వం చేస్తున్న పనులను వివరిస్తున్నారని అంటున్నారు. కానీ, బీజేపీ నేతలు మాత్రం ఈ విషయంలో మాట్లాడటం లేదని, దీంతో కూటమిలో బీజేపీ పాత్ర నామమాత్రంగా ఉందనేలా పార్టీ నేతలే అవకాశం ఇస్తున్నారని అంటున్నారు. ఈ పరిస్థితుల్లో బీజేపీలో ప్రస్తుతం అనూహ్య మార్పు మొదలైందని అంటున్నారు. కేంద్ర నాయకత్వం ఆదేశాలో.. క్షేత్రస్థాయి కార్యకర్తల అంతర్గత సమాచారమో కానీ బీజేపీ రాష్ట్ర పెద్దలు ప్రభుత్వ వ్యవహారాలను సొంతం చేసుకునేలా అడుగులు వేస్తున్నారని చెబుతున్నారు. దీనికి తాజా ఉదాహరణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పోలవరం ప్రాజెక్టు సందర్శనే అంటున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ రెండేళ్లలో పోలవరం పనులు పరిగెట్టిస్తున్నారు. 2014-19 మధ్య 72 శాతం పూర్తయిన ఈ ప్రాజెక్టు ఆ తర్వాత ఐదేళ్లు ముందుకు కదల్లేదని అంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టును 89 శాతం పూర్తిచేసినట్లు సీఎం చంద్రబాబు స్వయంగా వెల్లడించారు. అంతేకాకుండా వచ్చే మార్చినాటికి ప్రాజెక్టును జాతికి అంకితం చేసేలా పనులు పూర్తి చేస్తామని కూడా వెల్లడించారు. దీంతో బీజేపీ నాయకత్వం కూడా మేల్కొందని అంటున్నారు. కేంద్ర నిధులతో నిర్మిస్తున్న పోలవరం క్రెడిట్ మొత్తం టీడీపీ వేసుకుంటోందని గ్రహించిన బీజేపీ ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వం, బీజేపీకి కూడా భాగస్వామ్యం ఉందనే కోణంలో ప్రచారం చేసేందుకు రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ను పంపిందని అంటున్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల్లో క్రమం తప్పకుండా పాల్గొనాలని, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో మిగిలిన రెండు పార్టీలకు సమానంగా బీజేపీకి క్రెడిట్ దక్కేలా మునుముందు నడుచుకోవాలని రాష్ట్ర బీజేపీకి స్పష్టమైన సూచనలు వచ్చాయని చెబుతున్నారు.

# పూరీ జగన్నాథ్ రథయాత్ర ప్రారంభం!

ఒడిశాలోని పూరీలో ఉన్న ప్రపంచ ప్రఖ్యాత జగన్నాథుని రథయాత్ర ప్రారంభమైంది. ఈ మహోత్సవంలో పాల్గొనేందుకు దేశ నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు పూరీకి తరలివచ్చారు. 'జై జగన్నాథ్' నినాదాలతో పూరీ వీధులు మార్మోగుతున్నాయి. జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రా దేవిలను రథాలపై వేంచేపు చేసి.. గుండిచా ఆలయం వరకు రథయాత్రను నిర్వహించనున్నారు. ఏడాదికి ఒకసారి గర్భగుడి నుంచి బయటకు వచ్చి, గుండిచా ఆలయంలోని తన అత్తవారింటికి వెళ్లే జగన్నాథుడి రథయాత్రకు ఎంతో విశేషం ఉంది. మూడు రథాలను ముందుకు లాగేందుకు విశేష సంఖ్యలో భక్తులు పోటీ పడతారు. ఈ నేపథ్యంలో ఒడిశా ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. 13 వేల మందికి పైగా పోలీసులను భద్రతా విధులకు కేటాయించారు. 19 మంది సీనియర్ ఐపీఎస్ అధికారులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. 473 సీసీటీవీ కెమెరాలు, 65 భారీ ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేశారు. ఈ రథయాత్ర ఈ నెల 24వ తేదీ వరకు జరగనుంది. ఈ యాత్రలో సుమారు 5 నుంచి 10 లక్షల మంది భక్తులు పాల్గొంటారని అంచనా. పూరీ జగన్నాథుని రథయాత్రను పురస్కరించుకుని ప్రముఖ సైకత శిల్పి సుదర్శన్ పట్నాయక్ ఒడిశాలోని పూరీ తీరంలో జగన్నాథుని సైకత శిల్పాన్ని అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. అదేవిధంగా 3 పెద్ద రథాలతో పాటు 100 చిన్నపాటి రథాలను కూడా ఇసుకతో




చూడముచ్చటగా రూపొందించారు. పర్యాటకులు ఈ సైకత శిల్పాలను చూసేందుకు భారీగా తరలి వస్తున్నారు. కొందరు తమ సెల్ ఫోన్‌లలో చిత్రాలు, వీడియోలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ పట్నాయక్ మాట్లాడుతూ.. భగవంతుడి దగ్గరకు భక్తులు వెళ్లడం సహజమేనని, కానీ, రథయాత్ర రూపంలో భగవంతుడే భక్తుల వద్దకు వస్తాడని.. ప్రపంచంలో ఇంత పెద్ద రథయాత కేవలం పూరీలోనే జరగడం విశేషమని పేర్కొన్నారు. కాగా.. రథయాత్రను ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు ప్రారంభించారు. తొలి రథాన్ని ఆయనతో పాటు ముఖ్యమంత్రి ముందుకు లాగడంతో యాత్ర ఘనంగా ప్రారంభం కావడం విశేషం.

## తిరుమల వెంకన్నను దర్శించుకున్న నారా భువనేశ్వరి.. ప్రత్యేక పూజలు



తిరుపతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి గురువారం తిరుమల శ్రీవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఇవాళ ఉదయం వైకుంఠం క్యూకాంప్లెక్సు ద్వారా ఆలయంలోకి చేరుకున్నారు. వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో వేంకటేశ్వరస్వామి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో జే. శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి భువనేశ్వరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆమె ఆలయంలో మూలవిరాట్టును దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వచనం అందించారు. టీటీడీ ఛైర్మన్, ఈవోలు కలిసి స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను నారా భువనేశ్వరికి అందజేశారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి సాధించాలని స్వామి వారిని నారా భువనేశ్వరి ప్రార్థించారు.

## స్థానిక ఎన్నికల్లో కూటమి కొత్త వ్యూహాలు



ఏపీలో స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధం అవుతోంది. దసరా తరువాత ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సమాయత్తం అవుతోంది. ఇప్పటికే సీఎం చంద్రబాబు ఈ ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసారు. ఇక.. కూటమి పార్టీల సమన్వయ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కలిసి కట్టుగా పోటీ చేయాలని డిసైడ్ అయ్యారు. పార్టీలు.. పోటీ చేసే సీట్ల పైనా ఏకాభిప్రాయంతోనే నిర్ణయాలు చేయాలని నిర్ణయించారు. ఏపీలో స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం.. ఎన్నికల సంఘం సిద్ధం అవుతున్నాయి. అక్టోబర్ నెలాఖరులో ఎన్నికలు జరిగే అవకాశం కనిపిస్తోంది. సర్ ప్రక్రియ పూర్తయిన తరువాత ఎన్నికల పైన నిర్ణయం ఉంటుందని ఇప్పటికే సీఎం చంద్రబాబు సంకేతాలు ఇచ్చారు. ఇప్పటి నుంచే పార్టీ కేడర్ ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారు. అందులో భాగంగా కూటమి పార్టీలు స్థానిక ఎన్నికలకు సమాయత్తం అయ్యే క్రమంలో సమన్వయం అవసరమని గుర్తించారు. దీంతో.. మూడు పార్టీల నేతలతో కూటమి సమన్వయ కమిటీ పలు నిర్ణయాలు తీసుకుంది. వచ్చే వారంల లోగా అసెంబ్లీ, పార్లమెంటు స్థాయిలో కమిటీల ఏర్పాటు చేయాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. క్షేత్ర స్థాయిలో కమిటీల నియామకం రాష్ట్రంలోని దాదాపు 100 మున్సిపాల్టీలకు ముందుగా ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. దీంతో, వాటిపై దృష్టి సారించాలని.. క్షేత్ర స్థాయిలో మరింత సమన్వయంతో పనిచేయాలని నేతలు నిర్ణయం తీసుకున్నారు. పోటీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో.. ఎక్కడ ఏ పార్టీ పోటీ చేయాలి.. ఎవరికి అవకాశం ఇవ్వాలనేది పూర్తిగా సమిష్టిగా నిర్ణయాలు ఉండాలని.. ఫలితం సైతం ఏకపక్షంగా ఉండేలా పని చేయాలని నిర్ణయించారు. అధినాయకుల స్థాయిలో మంచి సమన్వయం ఉన్నా.. క్షేత్రస్థాయిలో అది ప్రతిబింబించడం లేదని, దీన్ని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూటమి నేతలు చర్చించారు. ముందుగా.. పార్లమెంటు లేదా జిల్లా స్థాయిలో ఓ కమిటీ అసెంబ్లీ స్థాయిలో మరో కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జిల్లా కమిటీలో మూడు పార్టీల జిల్లా అధ్యక్షులు, ఎంపీ, ఆ పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యేలు, అసెంబ్లీ ఇన్‌చార్జ్ లు సభ్యులుగా ఉంటారు. క్షేత్రస్థాయిలో సమన్వయ బాధ్యతను ఈ కమిటీలు తీసుకునేలా ప్రతిపాదించారు. సీట్ల కేటాయింపు పై ఏకాభిప్రాయంతో వ్యవహరించాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.

## పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన గవర్నర్ నజీర్



హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భుజం నొప్పితో కొంతకాలంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆస్పత్రిలో కుడి భుజానికి (రొటేటర్ కఫ్) శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలిసిందే. సర్జరీ అనంతరం హైదరాబాద్‌లోని తన నివాసంలో పవన్ విశాంత్రి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ గురువారం పరామర్శించారు. హైదరాబాద్‌లోని పవన్ నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై గవర్నర్ ఆరా తీశారు. వైద్యుల సూచనలు తప్పకుండా పాటించాలని సూచించారు. త్వరగా కోలుకుని పూర్తి ఆరోగ్యంతో విధుల్లోకి రావాలని గవర్నర్ ఆకాంక్షించారు. అలాగే, పవన్ స్వగృహంలోని లైబ్రరీని గవర్నర్ నజీర్ సందర్శించారు. లైబ్రరీలోని పలు పుస్తకాలను పరిశీలించారు. రచయితలు, స్కాలర్స్, పబ్లిక్ పాలసీ నిపుణుల పుస్తకాలపై చర్చించారు. పవన్ అభ్యర్థనపై ఓ పుస్తకంపై గవర్నర్ ఆటోగ్రాఫ్ చేశారు. ఆప్యాయంగా వచ్చి పరామర్శించిన గవర్నర్‌కు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.

## లక్షలాది మంది ఉపాధి దెబ్బతీసేందుకే జగన్ కుట్రలు: యనమల

అమరావతి : ఆక్వా రంగంపై వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. జగన్ ఆక్వా రంగాన్ని పూర్తిగా నాశనం చేయాలని కోరుకుంటున్నారని, తద్వారా ఆ రంగంపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది ప్రజలకు ఉపాధి అవకాశాలు లేకుండా చేయాలన్నదే ఆయన ప్రధాన ఉద్దేశమని ఆరోపించారు. అంతర్జాతీయ మార్కెట్లు ఎప్పటికప్పుడు మారుతూ దేశీయ మార్కెట్‌పై చూపే గణనీయమైన ప్రభావాన్ని అర్థం చేసుకోవడంలో జగన్ పూర్తిగా విఫలమయ్యారని యనమల ఎద్దేవా చేశారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు సమగ్ర ఆర్థిక అభివృద్ధిని దెబ్బతీసి.. ఆంధ్రప్రదేశ్‌ను తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిన ఘనత జగన్‌దేనని యనమల దుయ్యబట్టారు. నాడు అధికారంలో ఉన్న సమయంలో ఆక్వా రంగానికి ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలు, రాయితీలను తొలగించడం ద్వారా ఈ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు.

# గోదారోల్లతో అట్లుంటది అనిపించుకుందాం

వచ్చే సంవత్సరం ఇదే నెలలో పుష్కరాలు రానున్నాయి. అందుకోసం గాను మన రాజమహేంద్రవరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కసరత్తులు చేస్తున్నారు. దీనిలో భాగంగానే పుష్కరఘాట్ వద్ద బాటిల్ బిన్‌ను ఏర్పాటు చేశారు. గోదావరి నదిలో ప్లాస్టిక్ కాలుష్య నివారణకు మున్సిపాలిటీ వారు ఈ బాటిల్ బిన్‌ను ఏర్పాటు చేశారు. పుష్కరఘాట్ వద్ద మాత్రమే కాకుండా ఇతర చోట్ల ఈ విధంగా ఏర్పాటు చేశారు. ఇది మంచి పరిణామమే. కాని ఈ చిన్న ప్రయత్నం రానున్న పుష్కరాలకి వచ్చే ప్రజానీకం వేసే చెత్తకు ఏ మాత్రం సరిపోదు. పుష్కరాలకి లక్షల్లోనే కాదు కోట్లలో జనం వచ్చినా ఆశ్చర్యపోనక్కరలేదు. మన గోదావరి పుష్కరాలంటే జనాలకి చాలా మక్కువ. చుట్టు ప్రక్కల ఊర్ల నుంచి మాత్రమే కాకుండా చాలా జిల్లాల నుండి, రాష్ట్రాల నుండి విదేశాల నుండి కూడా జనం వస్తారు. వారితో పాటు వ్యర్థాలను మోసుకువస్తారు. ఆ వ్యర్థాలన్ని మన నగరంలోనే ఉండిపోతాయి. విడిచిపెడతారు. కాబట్టి రానున్న క్రౌడ్‌ని తట్టుకునే విధంగా మన పాలకులు చర్యలు తీసుకోవాలి. ముందుగా నగరవాసులకి తగిన సూచనలు ఇస్తూ వారిని మేల్కొలపాలి. వార్డు కార్పొరేటర్ల సమావేశాలను ఏర్పాటు చేసి ఆయా వార్డు ప్రజలను ఆయా వార్డు కార్పొరేటర్లే అప్రమత్తం చేసేటట్లు చేయాలి. మున్సిపాలిటీ వారు ఆటోలలో, కరపత్రాలు ద్వారా, సిటీకేబుల్ ద్వారా ప్రజలకు సూచనలిస్తూ నగర కీర్తిని ఇనుమడింపచేసేందుకు వారి వారి బాధ్యతలను వారికి గుర్తు చేస్తూ వారిని ఉత్తేజపరచాలి. పుష్కరాలు అంటే ఒక ఇంటికి సంబంధించిన పండుగ కాదు. ఇది మన ఊరి పండుగ. గోదారోల్లో అంటే మామూలోలు కాదు, గోదారోల్లతో అట్లుంటది అంటూ చెప్పడం కాదు. తిరుమలలో నిత్యం లక్షలమంది భక్తులు వచ్చిన ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చెత్త పెరగకుండా ఎలా అయితే పారిశుధ్య చర్యలు చేపడుతున్నారో అదే రీతిలో ఇక్కడ మన రాజమహేంద్రవరం నగరంలోను జరగాలి. ముందుగా నగర ప్రజలే బాధ్యతగా మెలగాలి. పుష్కరాలకు వచ్చిన జనం మన నగరాన్ని ప్రశంసించాలే కాని లోటుపాట్లను ఎత్తిచూపకుండా తగు జాగ్రత్తలు మన పాలకులు తీసుకోవాలి. అందుకు పూర్తి మద్దతును నగర ప్రజలు ఇవ్వాలి. ఇంటిపేరు కస్తూరి, ఇల్లు గబ్బిలాల కంపు అనే సామెతలా కాకుండా గోదారమ్మ కీర్తిని, రాజమహేంద్రవరం ఘనకీర్తిని ఇనుమడింప చేయాలి. అప్పుడే గోదారోల్ల మండి మేము అని సగర్వంగా చెప్పుకోగలుగుతాము. కరోనా సమయంలో కరోనా మహమ్మారిపై రకరకాలుగా పాటలు ఆటోల ద్వారా మైకులలో ఎనౌన్స్ చేస్తూ తగు సూచనలు ఇస్తూ ప్రజలను అప్రమత్తం చేశారో అదే విధంగా పుష్కరాలకు కూడా ఒక ప్రక్క మన నగర కీర్తిని కీర్తిస్తూ మరో ప్రక్క రాబోయే అతిథులను ఎలా స్వాగతించాలో, ఏ విధమైన చర్యలు తీసుకోవాలో పాటల రూపంలో ప్రజలకు తెలియజేయాలి. కుక్కల బెడద లేకుండా ముందుగానే నగరంలోని కుక్కలను నగర శివార్లలో షెడ్లను ఏర్పాటు చేసి వాటిని అక్కడకు తరిలించాలి. ఇంకా ఒక సంవత్సరం ఉంది కదా అని నిర్లక్ష్యంగా ఉండకూడదు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి అన్నట్లు గానే సమయం ఉండగానే తగు ఏర్పాట్లు పాలకులు చేయాలి. ఏది ఏమైనా రాబోయే పుష్కరాలను పాలకులు, ప్రజలు కలసి మన గోదావరి నది పుష్కర ఏర్పాట్లను చూసి మిగిలిన నదులు పుష్కర సమయంలోని వారు ఆచరించేలా మనం చర్యలు చేపట్టాలి. మన పుష్కర ఏర్పాట్లు మిగిలిన నదుల వారికి ఆదర్శం కావాలి. మహాశివరాత్రికి రాజమహేంద్ర వరం చాలా బావుంటుంది అనే పేరు వచ్చినట్లుగానే అన్ని నదుల పుష్కరాల కంటే గోదావరి నది పుష్కరాలు అత్యంత వైభవంగా వుంటాయి అని పేరు సంపాదించుకోవాలి. తొక్కిసలాటలు జరుగకుండా చూదాలి.



- గొర్రెల సత్యవతి, సెల్: 9492387819

# ఇర్రిపాకలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో యనమల రామకృష్ణుడు భేటీ



జగ్గంపేట, జులై 16 జి.ఎస్.బి వార్త : జగ్గంపేట మండలం ఇర్రిపాకలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్వగృహానికి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ఉదయం చేరుకున్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ యనమల రామకృష్ణుడికి స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం ఇరువురు నేతలు సమావేశమై పలు అంశాలపై చర్చించారు. అల్పాహారం అనంతరం యనమల రామకృష్ణుడు, జ్యోతుల నవీన్ కలిసి కిర్లంపూడి వెళ్లి మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కుటుంబాన్ని పరామర్శించేందుకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, బుర్రి సత్తిబాబు, అనుకూల శ్రీకాంత్, నీలం శ్రీను, తూము కుమార్ తుని, జగ్గంపేట నియోజకవర్గాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# కాకినాడ వార్ఫ్ రోడ్డులో శానిటేషన్ పనులపై పరిశీలించిన కమిషనర్

**నీటి పైప్‌లైన్ మరమ్మతులు, రహదారి విస్తరణ, ఆక్రమణల తొలగింపుకు ఆదేశాలు -- ప్రజలు పన్నులు చెల్లించి సహకరించాలని విజ్ఞప్తి**



కాకినాడ సిటీ జూలై 16 జి ఎస్ బి వార్త : కాకినాడ నగరాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ గురువారం ప్రభుత్వాసుపత్రి నుంచి వార్ఫ్ రోడ్ వరకు జరుగుతున్న శానిటేషన్ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాత బస్టాండ్ పరిసర ప్రాంతాలను సందర్శించి పారిశుద్ధ్యం, డ్రైనేజీ, నీటి సరఫరా, రహదారుల పరిస్థితిని పరిశీలించి సంబంధిత అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పరిశీలన సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, సెంట్రల్ మెడికల్ స్టోర్ సమీపంలో వాహనాల పార్కింగ్ కారణంగా ప్రధాన డ్రెయిన్‌పై నిర్మించిన ఫుట్‌పాత్ వల్ల డ్రైనేజీ శుభ్రపరిచే పనులకు ఆటంకం కలుగుతోందన్నారు. లీకేజీ ఉన్న నీటి పైప్‌లైన్‌ను తక్షణమే మరమ్మతు చేయాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. మరమ్మతుల కారణంగా జగన్నాథపురం పరిసర ప్రాంతాలకు ఒక రోజు నీటి సరఫరా నిలిపివేయాల్సి వస్తుందని, ఆ ప్రాంత ప్రజలకు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందిస్తామని తెలిపారు. జగన్నాథపురం ప్రధాన రహదారి విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని, స్థానిక ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధుల సహకారంతో త్వరలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఆ ప్రాంతంలోని డ్రైన్లు, మ్యాన్‌హోల్స్‌ను పూర్తిగా శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. వార్ఫ్ రోడ్డులో ఫుట్‌పాత్‌లపై జరిగిన ఆక్రమణలను తొలగిస్తున్నామని, బస్ షెల్టర్లు, యంత్రాలు, పెరిగిన చెట్ల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. నగర ప్రవేశ ద్వారంగా ఉన్న ఈ రహదారిపై ఏర్పాటు చేసిన అనధికార ఫ్లెక్సీలను స్వచ్ఛందంగా తొలగించాలని రాజకీయ నాయకులు, నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు. తొలగించకపోతే నగరపాలక సంస్థ చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. అలాగే నగరాభివృద్ధికి ఆర్థిక వనరులు ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ ఆస్తి పన్ను, నీటి పన్నును సకాలంలో చెల్లించి నగరపాలక సంస్థకు సహకరించాలని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకుడు గదుల సాయిబాబా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించినట్లు కాకినాడను పచ్చదనంతో, పరిశుభ్రంగా తీర్చిదిద్దే దిశగా కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ సమర్థవంతంగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతోపనిచేస్తుండటంతో నగరాభివృద్ధి వేగంగా జరుగుతోందనిపేర్కొన్నారు. వార్ఫ్ రోడ్డులో ప్రతిపాదిత ఫుడ్ కోర్టు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, అక్కడి ఆక్రమణలను తొలగించి వ్యాపారులను ప్రత్యామ్నాయ ప్రదేశాలకు తరలించే ప్రక్రియ చేపడతామని తెలిపారు. నగర అభివృద్ధికి వ్యాపారులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్, శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు, వాటర్ వర్క్స్ డీఈ లక్ష్మీనారాయణ, ఉద్యానవన శాఖ ఏడీ శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈథన్‌ఆయిల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా పోరాడుతున్నది కాంగ్రెస్ పార్టీ



గోకవరం జూలై 16 (జి ఎస్ బి వార్త ): నిన్న జరిగిన జగ్గంపేట టిడిపి సమావేశంలో గుమ్మల దొడ్డి అసాగో ఫ్యాక్టరీ గురించి మాట్లాడుతూ అధిగత వైసిపి ప్రభుత్వం లో నిర్మించారు అప్పుడు కాంగ్రెస్ పార్టీగా మీరు ఏం చేశారు అప్పుడు ఎందుకు ఆపలేదు అన్నట్లుగా నాయకులు మాట్లాడారు అయ్యా నా పేరు కొండ శ్రీను నేను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగ ప్రధాన కార్యదర్శిగా ఆరోజు మా జగ్గంపేట నియోజకవర్గ మరోటి శివ గణేష్ గారు మా మండల పార్టీ అధ్యక్షుడు గుర్రాల రత్నాజీ గారు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంతా కలిపి రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ లో మా గణేష్ గారి సహకరించినటువంటి విషయాలన్నీ కూడా అచ్యుతాపురం గుమ్మలదొడ్డి బహుజిపేట వెదురుపాక పాంప్లెట్ రూపంలో పంచి జగన్మోహన్ రెడ్డి గారిని శంకుస్థాపానికి రాకుండా అడ్డుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చి మేమంతా సిద్ధమై ఉన్న టైంలో పోలీసు వారు రాత్రి 9 గంటలకు వచ్చి బలబద్రపురంలో శివ గణేష్ గారిని తంటికొండలో కొండ శ్రీను అయినటువంటి నన్ను అచ్యుతాపురం గుర్రాల రత్నాజీ గారిని మాసారు పాపారావు గారిని పెంటపల్లి గ్రామంలో బొల్లం బాపు రాజు గారిని కోలపర్తి వీర వెంకట రావు గారిని ఎర్రంపాలెం గ్రామంలో పిల్లలు నాగేశ్వరావు గారిని మా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరినీ కూడా అరెస్టు చేసి కోరుకొండ పోలీస్ స్టేషన్ తరలించి నైట్ అంతా మరుసటి రోజు జగన్మోహన్ రెడ్డి వచ్చి వెళ్లి వరకు పోలీస్ స్టేషన్లోనే ఉంచారు అప్పు నుంచి దానిమీద ఫైట్ చేస్తానే ఉంది కాంగ్రెస్ పార్టీ తరవాత టిడిపి గవర్నమెంట్ అధికారులకు వచ్చిన తర్వాత గౌరవ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ గారు ఆ ఫ్యాక్టరీ కొచ్చి లోన విషయాలన్నీ చూసి ఆరోజు కొండ శ్రీనన్న నేను చెప్పినవన్నీ విని ఫ్యాక్టరీ వారికి నేను చెప్పిన విషయాలు మీద అడిగి తెలుసుకుని వారం రోజుల్లో మీరు ఈ స్మెల్ లో సౌండ్ పొలియుడైన వాటర్ లేకుండా చేయాలి లేకపోతే నేనే వచ్చి ఫ్యాక్టరీ దగ్గర కూర్చుంటాను గేటు దగ్గర అని గౌరవ శాసనసభ్యులు ఒక కమిటీ వేశారు ఆ తర్వాత నవీన్ గారు వచ్చి ఫ్యాక్టరీలో లోన ఏం జరుగుతుందో చూసి వెళ్లారు ఆ తరువాత ఎమ్మెల్యే గారు మళ్లీ రాకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా ప్రజలు పడుతున్న కష్టాలు చూసి బాధలు చూసి మా మరోతి శివ గణేష్ గారు ఆమర నిరాహార దీక్షకు పిలుపునిస్తే ఆ నిరాహార దీక్షకు పాతంశెట్టి సూచన గారు వారి సతీమణి గణేష్ గారికి మద్దతుగా ముగ్గురు కలిపి ప్రాణాలకు తెగించి ఐదు రోజులు ఆమరణ శక్తి పోలీసు వారు అర్ధరాత్రి వచ్చి ఆ నిరాహార దీక్షను భంగం చేసి వీళ్లను సంగతి గౌరవ శాసనసభ్యులకు తెలియదా నియోజవర్గంలో ఉన్న ప్రజా ప్రతినిధులకు ప్రజలకు తెలియదా ఆరోజు ఏం చేశారని మీరు నిన్న మీ సమావేశంలో నిందించడం మంచిది కాదు ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ ఆ ఫ్యాక్టరీ మీద నేషనల్ ట్రిబనల్ లో కేస్ వేయడం కూడా జరిగింది ఒక్క సారి అక్కడ ప్రజలకు ఉన్న కష్టాలు నష్టాలు ఆలోచించి గౌరవ శాసనసభ్యులు ప్రభుత్వానికి తెలియజేసి ఆ ఫ్యాక్టరీని ఆపిల్ ఆపింపవలసిందిగా గుమ్మల దొడ్డి బావాజీపేట అచ్చుతాపురం వెదురుపాక గ్రామ ప్రజలు దొరిపిన ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం కొండ శ్రీను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ బాగా ప్రధాన కార్యదర్శి కాకినాడ జిల్లా ఉపాధ్యక్షుడు జగ్గంపేట నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీ

# కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న హుండీ ఆదాయం రూ.2.14 కోట్లు.



ఆత్రేయపురం (జి ఎస్ బి వార్త) జూలై 16 : కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో బుధవారం నిర్వహించిన హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమంలో 27 రోజుల కాలానికి గాను మొత్తం రూ.2,14,33,242 ఆదాయం వచ్చినట్లు దేవస్థాన అధికారులు వెల్లడించారు. దేవస్థాన ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు , కార్యనిర్వహణాధికారి మరియు డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. లెక్కింపులో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రధాన ఆలయం, శ్రీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయ హుండీల ద్వారా రూ.1,66,13,656, అన్నప్రసాదం హుండీల ద్వారా రూ.48,19,586 ఆదాయం లభించింది. మొత్తం 27 రోజుల కాలానికి రూ.2.14 కోట్లకు పైగా ఆదాయం వచ్చినట్లు తెలిపారు. గత హుండీ లెక్కింపులో రోజువారీ సగటు ఆదాయం రూ.7,18,736 ఉండగా, ప్రస్తుతం అది రూ.7,93,823కు పెరగడం విశేషమని అధికారులు పేర్కొన్నారు. అలాగే హుండీలలో 19 గ్రాముల బంగారం, 1 కిలో 237 గ్రాముల వెండి, 11 దేశాలకు చెందిన 94 విదేశీ కరెన్సీ నోట్లు లభించాయి. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు చి. రాంబాబు, టి. సాయిప్రసాద్, చి. సత్యనారాయణ, ఎం. త్రిమూర్తులు, వి. సుందర శేషావతారం (అర్చకులు) పాల్గొన్నారు. పర్యవేక్షణాధికారులుగా డి. సురేష్ బాబు (అసిస్టెంట్ కమిషనర్), ఎం. రాధాకృష్ణ, బి. కిరణ్, ఎం. సత్యనారాయణ హాజరయ్యారు. అర్చక స్వాములు, వేదపండితులు, గ్రామస్థులు, పత్రికా ప్రతినిధులు, పోలీసులు, శ్రీవారి సేవకులు, కరూర్ వైశ్య బ్యాంక్ ప్రతినిధులు మరియు దేవస్థాన సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇర్రిపాక శివకేశవుల ఆలయ సంప్రోక్షణ

**అనంతరం ఎమ్మెల్యే నెహ్రూ మణికి వేద ఆశీర్వచనాలు**

**తిరుమంజనం సేవలో పాల్గొని తిరిగొచ్చిన ఎమ్మెల్యే నెహ్రూ మణి దంపతులకు ఘన స్వాగతం**



జగ్గంపేట జులై 16:( జి ఎస్ బి వార్త ) : జగ్గంపేట మండలం ఇర్రిపాకలోని ఏలేరు నది తీరాన ఉన్న శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి టిటిడి శివకేశవుల ఆలయాల సంప్రోక్షణ కార్యక్రమం ఘనంగా జరిగింది. సంప్రోక్షణ అనంతరం తిరుమలలో జరిగిన తిరుమంజనం సేవలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్న అనంతరం ఇర్రిపాకకు చేరుకున్న జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యుడు, శివకేశవుల ఆలయ ధర్మకర్త జ్యోతుల నెహ్రూ మణి దంపతులకు ఆలయ అర్చకులు స్వామివారి శేషవస్త్రం, తీర్థ ప్రసాదాలు, నేలతాళాలతో వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతులనవీన్, బుర్రి సత్తిబాబు, అనుకుల శ్రీకాంత్, నీలం శ్రీను, తూము కుమార్ తో పాటు పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# కాకినాడలో ఈ నెల 18న ముద్రగడ పద్మనాభం సంతాప సభ :

**కాపు సద్భావన సంఘం**



కాకినాడ సిటీ జూలై 16 జి ఎస్ బి వార్త : దివంగత కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం స్మారకార్థం ఈ నెల 18వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటలకు కాకినాడలోని 'శుభం కాపు కళ్యాణ మండపం'లో సంతాపసభనిర్వహించనున్నట్లు కాపు సద్భావన సంఘం, జేఏసీ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.?గురువారం ఉదయం కాకినాడలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కాపు సద్భావన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి ఏసుదాసు (వై.వి. దాసు) మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం అందరివాడని, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, వర్గాల ప్రజలు ఆయనను అభిమానించేవారని పేర్కొన్నారు. అందుకే కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా ఈ సభను సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ వేదికపై ఎవరూ తమ వ్యక్తిగత రాజకీయ అభిప్రాయాలను మాట్లాడకూడదని, కేవలం ముద్రగడకు నివాళులు అర్పించేందుకే ఈ కార్యక్రమాన్ని పరిమితం చేయాలని స్పష్టం చేశారు. కిర్లంపూడిలో జరిగిన ముద్రగడ అంతిమయాత్రకు తరలివచ్చిన జనం ఒక మహాసముద్రాన్ని తలపించిందని, ఆయన వంటి గొప్ప నేతను కోల్పోవడం రాష్ట్రానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ముద్రగడ మృతికి సంతాపంగా ఈ నెల 18వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఎవరికి ఎక్కడ వీలైతే అక్కడ, పార్టీల రహితంగా సంతాప కార్యక్రమాలను నిర్వహించాలని ఏసుదాసు ఈ సందర్భంగా ప్రజలకు, అభిమానులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిట్నిడి శ్రీనివాస్, కొప్పి శెట్టి శ్రీను , రాజా, తదితరులు పాల్గొన్నారు

# మరిడమ్మ అమ్మవారికి కిలో వెండి వాలుజడ బహుకరణ



పెద్దాపురం, జూలై 16, జి ఎస్ బి వార్త : పెద్దాపురం గ్రామ దేవత శ్రీ మరిడమ్మ అమ్మవారికి దాతలు రావుల శివ, సౌజన్య దంపతులు ఒక కిలో వెండితో తయారు చేసిన వెండి వాలుజడను బహుకరించారు. గురువారం వారు మొక్కుకున్న రీతిగా ఆలయంలో అమ్మవారి ఎదుట వాలు జడను ఆలయ అధికారిణి కె విజయలక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దాతలకు వేద ఆశీర్వచనం అందించి అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం ఆలయ అధికారిణి చేతుల మీదుగా అందజేశారు.

# గురుపౌర్ణమి వేడుకలకు అంకురార్పణ



పెదపూడి(జి ఎస్ బి వార్త) : కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లలమామిడాడలో బోడావారి వీధిలో అభయ గణపతి ఆలయంలో వేంచేసియున్న శిరిడి సాయిబాబా వారికి ఈనెల 29 బుధవారం గురు పౌర్ణమి సందర్భముగా పంచామృత అభిషేకములు, ఉత్సవము అంకురార్పణ కార్యక్రమము ఉదయం 6:10 నిమిషాలకు ద్వారంపూడి వెంకటరెడ్డి (చింతపండు), ఆలయ ధర్మకర్త మేడపాటి సాయిబాబా రెడ్డి చేతుల మీదుగా ఆలయ ప్రధాన అర్చకులు ఇంద్రగంటి మూర్తి ఆధ్వర్యంలో వినాయక పూజ అనంతరం పుస్తక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కన్వీనర్ ద్వారంపూడి యవరాజారెడ్డి మాట్లాడుతూ గురుపౌర్ణమి వేడుకల్లో బాబా వారికి విశేషమైన అభిషేకములు, పూజా కార్యక్రమాలు, రథోత్సవము, అన్నదాన కార్యక్రమము, పారాయణ కార్యక్రమాలను ఏర్పాటు చేయుచున్నట్లు యువ రాజారెడ్డి తెలిపారు. భక్తుల గోత్రనామాలు మీద బాబా వారి కి పంచామృత అభిషేకము పూజాది కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గురు పౌర్ణమి రోజు నిర్వహించే అన్నదానం నిమిత్తం భక్తుల యొక్క సహాయ సహకారములు అంద చేయవలెనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోడావారి వీధి సాయిబాబా ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మలబార్ గోల్డ్ ఢ డైమండ్స్ లో 'నువా' వజ్రాభరణాల ప్రదర్శన




కాకినాడ సిటీ జూలై 16 జి ఎస్ బి వార్త : ప్రముఖ జ్యువెలరీ సంస్థ మలబార్ గోల్డ్ ఢ డైమండ్స్ షోరూమ్‌లో నువా పేరిట సరికొత్త వజ్రాభరణాల ప్రదర్శనను ఘనంగా నిర్వహించారు. ఆధునిక మహిళల అభిరుచులకు అనుగుణంగా ఈ సరికొత్త కలెక్షన్‌ను మార్కెట్లోకి తీసుకువచ్చారు.? 18 క్యారెట్ మరియు 14 క్యారెట్ బంగారంతో రూపొందించిన ఈ ఆభరణాలలో వజ్రాలు, రత్నాలు, సిరామిక్ కలర్ ఎనామెలింగ్ మరియు బహువర్ణ రోడియం ఫినిష్‌లను మేళవించి మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఈ ప్రత్యేకమైన 'నువా' కలెక్షన్‌ను ప్రముఖ బాలీవుడ్ నటి, మలబార్ బ్రాండ్ అంబాసిడర్ కరీనా కపూర్ ఖాన్ ఆవిష్కరించారు. ప్రకృతిలోని సూక్ష్మ నిర్మాణాలు, ఆకృతులు మరియు వాటిలోని వినూత్న అందాలను వేడుక చేసుకోవడమే ఈ కలెక్షన్ ప్రధాన ఉద్దేశ్యమని మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పీ. అహ్మద్ తెలిపారు.?ఈ 'నువా' ఆభరణాలు వివిధ రకాల సందర్భాలకు నప్పడమే కాకుండా, నేటి తరం మహిళల ఆధునిక జీవనశైలికి అద్దం పట్టేలా ఉన్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. వినూత్న శైలిలో ఉన్న ఈ వజ్రాభరణాలు వినియోగదారులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

# కాకినాడలో శిథిలావస్థకు చేరిన చారిత్రక బ్రహ్మంగారి మఠం

### పునర్నిర్మించాలని డిమాండ్

కాకినాడ సిటీ జూలై 16 జి ఎస్ బి వార్త : స్థానిక ఉప్పుటేరును ఆనుకుని, గంజాం వారి వీధి జంక్షన్ వార్ఫ్ రోడ్‌లో ఉన్న ప్రసిద్ధ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. స్వాతంత్ర్యానికి పూర్వం నాటి ఈ పురాతన మఠాన్ని తక్షణమే పునర్నిర్మించాలని స్వయంభూ భోగి గణపతి పీఠం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కాకినాడ నగరానికి, జిల్లా కేంద్రానికి ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఈ ఐకాన్‌ను ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని భక్తులు దర్శించుకుంటూ ఉంటారని పీఠం నిర్వాహకులు గుర్తు చేశారు.?ఈ సందర్భంగా గణపతి పీఠం ఉపాసకులు దూసర్లపూడి రమణరాజు నేతృత్వంలో త్రినాథ వ్రత వేదిక, శ్రీవారి సేవా సమితి, హరహర మహాదేవ భజన సమాఖ్య సభ్యులతో గురువారం సమావేశం నిర్వహించారు.?పుష్కర నిధులతో పునరుద్ధరణ: వచ్చే ఏడాది జరగబోయే గోదావరి పుష్కరాల నిధులను ఉపయోగించి ఈ బ్రహ్మంగారి మఠాన్ని తక్షణమే పునరుద్ధరించాలి. ఈ మఠ ప్రాంగణం పిండ ప్రదానాలు చేసే ముఖ్య రేవుగా ఉన్నందున, రాజమహేంద్రవరంలోని కోటి లింగాల రేవు తరహాలోనే దీనిని కూడా ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలి. గతంలో స్మార్ట్ సిటీ ప్రణాళికలో కొన్ని పనులు చేసినప్పటికీ.. ప్రస్తుతం ఇక్కడ ఉప్పుటేరు ఒడ్డున స్నాన ఘట్టాలు, షెల్టర్లు, తాగునీరు, టాయిలెట్ వంటి కనీస వసతులు లేవు. భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బనగానపల్లెలోని బ్రహ్మంగారి మఠాన్ని అభివృద్ధి చేసి, భారీ వసతి గృహాన్ని నిర్మించినట్లుగానే.. అలాగే పలు జిల్లాల్లో జీర్ణావస్థలో ఉన్న బ్రహ్మంగారి మందిరాలకు టిటిడి నిధులు కల్పిస్తున్నందున, కాకినాడ మఠానికి కూడా అవే నిధులు కేటాయించాలి. జీర్ణావస్థలో ఉన్న ఆలయాలు, మఠాలను పునరుద్ధరించకుండా వదిలివేయడం సమాజానికి శుభకరం కాదని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మఠం పునరుద్ధరణను కోరుతూ భక్తుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని ముఖ్యమంత్రి, టిటిడి చైర్మన్, మరియు జిల్లా కలెక్టర్‌కు పంపినట్లు దూసర్లపూడి రమణరాజు తెలిపారు.



## రిపోర్టర్ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చెయ్యాలి

### దళిత సంఘాలు డిమాండ్



అనపర్తి జూలై 16 ( జి ఎస్ బి వార్త) : కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి దళితులపైన దాడులు పెరిగాయని దళిత నాయకులు అన్నారు. అనపర్తి కళావేదిక ఆవరణలో దళిత సంఘాలు ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ మాల మహానాడు ప్రధాన కార్యదర్శి లింగం శివప్రసాద్, మాల మహానాడు రాష్ట్ర యువజన అధ్యక్షులు ఆరే రాము, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి నల్లా చిన్నారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లింగం శివ ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల అనపర్తి మండలం రామవరం గ్రామంలో అధికార ప్రతిపక్ష రాజకీయ పార్టీల మధ్యన జరిగిన రాజకీయ కుమ్ములాటలో ఎంతోమంది వీడియోలు తీసుకున్నప్పటికి కేవలం దళితుడు వీడియోలు తీస్తున్నాడు అని ఒకే ఒక్క కారణం చేత రిపోర్టర్ నొక్కి శ్రీను చేతిలో ఉన్న సెల్ పగలగొట్టి అతనిపై దాడి చేయడం చాలా దుర్మార్గమైన చర్యఅని అన్నారు. ఎమ్మెల్యే సమక్షంలోనే అతని అనుచరులు ఈ దాడికి పాల్పడటం చాలా సిగ్గుచేటు అని ఇటువంటి పరిస్థితి ఇలాగే కొనసాగితే కుటమి నాయకుల్ని దళితపేటలో తిరగనివ్వబోమని హెచ్చరించారు. ఆరే రాము మాట్లాడుతూ నొక్కి శ్రీను పై దాడి చేసిన వారిని 24 గంటల్లో అరెస్టు చేయకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని దళితుల్ని ఇంకా అణిచివేయాలనే ధోరణి మానుకోవాలని అన్నారు. నల్లా చిన్నా రావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో దళితుల మీద దాడులు అధికమయ్యాయని కుటమి ప్రభుత్వానికి దళితులంతా ఓట్లు వేస్తే కూటమి ప్రభుత్వంలో కూడా దళితుల మీద దాడులు పెరిగిపోయాయని కులాల మధ్య మతాల మధ్య దాడులు పెరిగాయని అన్నారు. విలేఖరి శ్రీను పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై చర్య తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని వారి అక్రమాలు అవినీతి ప్రశ్నించినందుకే శ్రీను పై దాడి చేశారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అనంతరం అనపర్తి సబ్ ఇన్స్పెక్టర్ ను కలిసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకుడు మందపల్లి రవి,విజ్ఞనమధు, మడికి ప్రసన్న, గుమ్మడి శివ, నేల వీర్రాజు, ఘటనలో గాయాలు పాలైన నొక్కి శ్రీను, నందిక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## "పల్లెబాటలో ఈగల్ కార్యక్రమం"

### అస్సాగో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, గుమ్మల్లదొడ్డి




గోకవరం జూలై 16 జి ఎస్ బి వార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడం, యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడం, అలాగే ero Cultivation of Ganja (గంజాయి సాగు నిర్మూలన) అనే లక్ష్యాలను సాధించేందుకు ఈగల్ (EAGLE) ఆధ్వర్యంలో గుమ్మలదొడ్డి విలేజ్ లో యున్న "అస్సాగో ఇండస్ట్రీస్" ఉద్యోగినీ ఉద్యోగులకు "పల్లెబాటలో ఈగల్" అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ ఎ.ఖ. శుక్లా వైస్ ప్రెసిడెంట్ ,దేవేందర్ కుమార్ గారు -- యూనిట్ హెడ్,పుల్లా రెడ్డి గారు -- ఏవీపీ,భవాని శంకర్ గారు -- మేనేజర్, అడ్మినిస్ట్రేషన్ ఢ సెక్యూరిటీ,సన్యాసి రావు గారు -- హెచ్ఆర్ మేనేజర్,రాజ్‌కుమార్ గారు -- సేఫ్టీ ఆఫీసర్ మరియు ప్లాంట్ ఎంప్లాయిస్ 100 మంది పాల్గొన్నారు. వారందరికీ మాదకద్రవ్యాల వినియోగం వల్ల, వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ జీవితం, సమాజం మరియు దేశ భవిష్యత్తుపై కలిగే దుష్పరిణామాలను ఈగల్ అధికారులు పీ.వి. సూర్య మోహన్ రావు గారు -- పోలీస్ ఇన్‌స్పెక్టర్, జూూ+ాజు తూర్పు గోదావరి మరియు పోలవరం జిల్లా హెచ్.సి. మధు గారు,పీ.సి. నాయుడు గారు,పీ.సి. రాజు గారు వివరంగా తెలియజేయడం జరిగింది. వారు నివాసముంటున్న ప్రాంతాల్లో ఎక్కడైనా గంజాయి సాగు జరుగుతున్నట్లు లేదా మాదకద్రవ్యాలకు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించిన వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి సమాచారం అందించాలని విజ్ఞప్తి చెయ్యడం జరిగింది. అలాగే ప్రతి గ్రామాన్ని "డ్రగ్ ఫ్రీ విలేజ్"గా, ప్రతి మండలాన్ని లి"జీరో గంజాయి సాగు ప్రాంతం"లిగా తీర్చిదిద్దేందుకు ప్రజల మరియు ఉద్యోగుల సహకారం ఎంతో అవసరమని వివరించారు. మాదకద్రవ్యాల నిర్మూలన అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొనడం జరిగింది. హాజరైన ఉద్యోగులచే డ్రగ్స్ రహిత ఏపీ కొరకు ప్రతిజ్ఞ చేయించడమైనది...

## జన్మనిచ్చిన గోకవరం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా...

### ఆర్టీసీ కాంప్లెక్స్‌లో నూతన ఆర్వో ప్లాంట్ ప్రారంభించిన కంబాల శ్రీనివాసరావు...

### రూ. 3 లక్షలు విరాళంతో ప్రయాణికులకు స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం...



గోకవరం, జూలై 16: జి ఎస్ బి వార్త : తనకు జన్మనిచ్చిన గోకవరం గ్రామ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని, విశ్వహిందూ దర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు అన్నారు. ప్రయాణికులు, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో గోకవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ప్రజా సేవే పరమావధిగా భావిస్తున్న కంబాల శ్రీనివాసరావు, గోకవరం ప్రాంత ప్రజలకు, ప్రతిరోజూ ఆర్టీసీ కాంప్లెక్స్‌కు వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం తన సొంత నిధుల నుంచి రూ.3 లక్షలు విరాళాన్ని అందజేసి, ఈ ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేసారు. తొలిత ఆయనకు ఆర్టీసీ యాజమాన్యం సిబ్బంది, కార్మికులు, ఘన స్వాగతం పలికి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, బస్టాండ్ ప్రాంతాలకు వచ్చే ప్రయాణికులు, విద్యార్థులు, కార్మికులు, ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గోకవరంలోనే కాకుండా కోరుకొండ, జగ్గంపేట రాజానగరం, సీతానగరం ఆర్టీసీ కాంప్లెక్స్ లో కూడా ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేస్తానని వెల్లడించారు. అలాగే గోకవరం గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని గుబ్బాలమ్మ ఆలయం వద్ద భారీ విగ్రహం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. అదే విధంగా గోకవరం గ్రామ ప్రజల అత్యవసర సమయంలో ఉపయోగపడే విధంగా ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తానని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. గోకవరం ఆర్టీసీ కాంప్లెక్స్‌కు రోజూ వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుండటంతో, ఈ ఆర్వో ప్లాంట్ వారి దాహార్తిని తీర్చడంతో పాటు ఆరోగ్యకరమైన తాగునీటిని అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతూ, విద్య, వైద్యం, తాగునీరు, దేవాలయాల అభివృద్ధి వంటి రంగాల్లో తనవంతు సహాయ, సహకారాలు అందిస్తున్నానని తెలిపారు. తాను పుట్టి, పెరిగిన గోకవరం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని వెల్లడించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ లో ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు కృషిచేసిన కంబాల శ్రీనివాసరావుకి రీజినల్ మేనేజర్ సత్యనారాయణ, గోకవరం ఆర్టీసీ మేనేజర్ సుచరిత, సిబ్బంది, కార్మికులు, స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...

## వారాహి ఆలతంలో మహిళల పారాయణం




పెదపూడి(జి ఎస్ బి వార్త) : కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లల మామిడాడ బిక్కవోలు రోడ్డులో ప్రాణ ప్రతిష్ట చేయబడిన శ్రీ వజ్రవారాహి అమ్మవారికి గుప్త నవరాత్రులలో రెండవ రోజు స్వప్న వారాహి అలంకారంలో దర్శనమిచ్చారు. తెల్లవారుజాము నుండి వారాహిమాలదారులు మరియు భక్తుల ఆధ్వర్యంలో విశేషమైన కుంకుమ పూజలు వారాహి అమ్మవారి మూలమంత్ర పరాయిణాధి కార్యక్రమాలను నిర్వహించారు. వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించి ధరించారు. భక్తులకు ప్రసాద వితరణ పప్పు రామకృష్ణారెడ్డి అన్నప్రసాద వితరణను కోనాల భాస్కరరెడ్డి సీతామహాలక్ష్మి కుటుంబ సభ్యులు సౌజన్యంతో ఏర్పాటు చేశారు. అమ్మవారికి భక్తులు విశేషమైన కానుకలను సమర్పిస్తున్నారు కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు వారాహిమాలదారులు భక్తులు పాల్గొన్నారు.

## పెనుగుదురు లో వన్ మంత్ ఫోర్ విజిట్ లో ఆక్రమణలపై పిర్యాదు




కరప (జిఎస్ బి వార్త) : కరప మండలం పెనుగుదురు లో గురువారం వన్ మంత్ ఫోర్ విజిట్ కార్యక్రమాన్ని పెనుగుదురు ప్రత్యేక అధికారి ఎంపిడిఓ జె శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కరప మండలం పెనుగుదురు లో రహదారి వెంట కొంతమంది డ్రైనేజీలు మూసివేస్తున్నారని, దీనికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. 10 పిర్యాదు లు రాగా పెనుగుదురు మూడు రహదారులు సెంటర్ రామచంద్రపురం, కాకినాడ, ద్రాక్షారామ విద్యార్థుల అవస్థలుపడుతున్నారని,సెంటర్ లో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని ఫిర్యాదు అందించారు. కొన్నిచోట్ల సర్వేలో పంట పొలాలు విస్తీర్ణం తక్కువ ఉన్నాయని, సర్వే చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈ కార్యక్రమంలో మండల హౌసింగ్ ఏ ఈ రవికుమార్,సర్వేయర్, ఆర్ ఐ పవన్, కార్యదర్శి జి చిరంజీవి శ్రీకాంత్,జనసేన నాయకులు మాజీ ఎంపీటీసీ తుమ్మలపల్లి మాచరావు,మండల జనసేన పార్టీ అధ్యక్షులు బండారు మురళి, గ్రామ కమిటీ నాయకులు నానిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ లో ఘనంగా శ్రీ జగన్నాథ రథయాత్ర

### ఇస్కాన్ బెంగళూర్ హరే కృష్ణ మూమెంట్ మరియు బేసిల్ వుడ్స్ జూనియర్స్ స్కూల్ ఆధ్వర్యంలో చిన్నారుల తో యాత్ర

కాకినాడ, జూలై 16:(జిఎస్ బి వార్త) : హరే కృష్ణ మూమెంట్, బేసిల్ వుడ్స్ జూనియర్స్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథ స్వామి, శ్రీ బలభద్రుడు, శ్రీమతి సుభద్రాదేవి వారి పవిత్ర రథయాత్ర మహోత్సవం గురువారం కాకినాడలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా బేసిల్ వుడ్స్ జూనియర్స్ స్కూల్ చిన్నారులు ఎంతో ఉత్సాహంగా శ్రీ జగన్నాథ స్వామివారి రథాన్ని లాగుతూ, హరినామ సంకీర్తనం, భజనలు, ఆధ్యాత్మిక గీతాల నడుమ రథయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి భక్తిపూర్వకంగా పాల్గొని జగన్నాథ స్వామివారి ఆశీర్వాదాలను పొందారు. భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం, భక్తి సంప్రదాయాలను చిన్నారులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన బేసిల్ వుడ్స్ జూనియర్స్ యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మరియు పాల్గొన్న భక్తులందరికీ హరే కృష్ణ మూమెంట్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.



## ముద్రగడకు నివాళులు అర్పించిన డాక్టర్ చప్పిడి

కిర్లంపూడి (జిఎస్ బి వార్త) : ఉద్యమ నేత మాటకు కట్టుబడే మనస్తత్వము స్వతహాగా కొన్ని మంచి వ్యక్తిత్వ భావాలు ఉన్న మాజీ మంత్రివర్యులు శ్రీ ముద్రగడ పద్మనాభ రెడ్డి గారు పరమపదించటం వారి కుటుంబానికి అలాగే అభిమానులకు తీరని లోటు అని రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు తెలియజేశారు అలాగే చిన్నప్పటినుంచి ఆయన వారి తండ్రిగారు వీర రాఘవరావు గారు ప్రత్తిపాడు ఎమ్మెల్యేగా రెండుసార్లు పనిచేశారు నేను కూడా వారి పక్క గ్రామం రామకృష్ణాపురంలో నివసించడం వల్ల వారి పరిచయం ఉన్నట్లు అప్పట్లో చాలామంది వెనుకబడిన బిసి విద్యార్థులకు ఆయన దారి చూపారని జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు డాక్టర్ చప్పిడి వెంట తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యనిర్వ కార్యదర్శి దేవు వెంకన్న పిల్లి శ్రీధర్ చప్పిడి మురళీకృష్ణ సురేష్ తదితరులు ఉన్నారు



# ఎస్ ఐ ఆర్ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, లోపరహితంగా తీర్చి దిద్దాలి:

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధీర ప్రసాద్**




కాకినాడ, జూలై 16:(జిఎస్ బి వార్త) : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను మరింత పారదర్శకంగా, లోపరహితంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధీర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ అమరావతి నుండి వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడి యో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా మ్యాపింగ్ కాని ఎన్నికల జాబితా, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ వంటి పెం డింగ్ అంశాలపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టరేట్ నుండి వర్చువల్ విధానంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధీర ప్రసాద్ పాల్గొన్నారు... అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.... ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఇంటింటి సర్వే గడువును మరో 10 రోజులు పెంచిం దని,ఈ లోపు పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచిం చారు. భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఈ ప్రత్యేక సమగ్ర సవరణ దోహద పడుతుందని, రానున్న వారంలో పెండింగ్ అంశా లను పూర్తి చేయడం ద్వారా భవిష్యత్తులో పనిభారాన్ని పూర్తిగాతగ్గించుకోవచ్చన్నారు.?ఓటర్ల వివరాల క్షేత్రస్థాయి పరిశీలనకు ఈ 10 రోజుల ఇంటింటి సర్వే చాలా ముఖ్యమని, దీని ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే అవకాశం ఉం టుందని తెలిపారు.?మ్యాపింగ్ కాని ఓటర్లను, భౌగోళికంగా సరైన పోలింగ్ కేంద్రాలకు మ్యాపింగ్ చేయాలన్నా రు.ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీక రణ రేషనలైజేషన్ చేయడం ద్వారా ఓటింగ్ రోజున ఓటర్లకు ఇబ్బందులు తప్పుతాయని పేర్కొన్నారు. నకిలీ,తప్పుడు ఓట్ల తొలగింపు తో పాటు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు,మరణించిన వారి ఓట్లను నిబంధనల ప్రకారం జాబితా నుండి తొలగించడం ద్వారా ఓటర్ల జాబితా స్వచ్ఛంగా మారుతుందన్నారు. అనామలి డెమో గ్రాఫిక్' కేసుల గురించి సమీక్షిస్తూ. ఒకే ఇంట్లో ఎక్కువ మంది ఓటర్లు ఉండటం, వయసు లేదా లింగ నిష్పత్తిలో తేడాలు వంటి డెమోగ్రాఫిక్ లోపాలను గుర్తించి సరిచేయాలని ఆదేశించారు.ఓటర్ల జాబితాలో సరైన ఫోటో లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మసకగాఉన్న ఫోటోల స్థానంలో స్పష్టమైన, సరైన ఫోటోలను పొందుపరచడం ద్వారా పోలింగ్ సమయం లో ఓటర్ల గుర్తింపు సులువ వుతుందన్నారు.లాజిస్టిక్ సమస్యలు, సాంకేతిక మరియు ఫిర్యాదుల సమస్యలను 48 గంటల లోపు యుద్ధప్రాతిపదికన పరిష్కరిస్తే అధికారుల జవాబుదారీతనం పెరు గుతుందని స్పష్టం చేశా రు.మొత్తంగా రాబోయే ఎన్నికల నాటికి ఎలాంటి తప్పులు లేని,అత్యంత ఖచ్చితమైన ఓటర్ల జాబి తా ను సిద్ధం చేయడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ప్రియా, ఏడు నియోజకవర్గాల ఏఈఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టు వరకు పోలవరం - మోడీ వరం




రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) : పోలవరం బహుళార్థ సాధక ప్రాజెక్టును సందర్శించేందుకు పలువురు బిజేపీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో కూడిన బృందం గురువారం రాజమహేంద్రవరం నుంచి పోలవరం ప్రాజెక్టు వరకు పోలవరం – మోదీ వరం నినాదాలతో భారీ సందర్శన యాత్రను నిర్వహించింది. ఈ సందర్భంగా గురువారం ఉదయం రాజమహేంద్రవరంలో ఎంపి దగ్గుబాటి పురంధేశ్వరి గృహంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు యాత్ర ఉద్దేశ్యాన్ని వివరించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించడం, ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలపై అవగాహన పెంపొందించుకోవడం, ప్రాజెక్టు పరిసర ప్రాంతాల పరిస్థితులను పరిశీలించడమే ఈ యాత్ర ప్రధాన లక్ష్యమని తెలిపారు. యాత్ర రాజమహేంద్రవరం వైపు నుంచి గోదావరి ఎడమ గట్టును ఆనుకుని పురుషోత్తపట్నం మీదుగా పోలవరం ప్రాజెక్టు ప్రాంతానికి చేరుకునేలా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలిఫెంట్ కొండ, రామదుర్గం, రామవరం, టన్నెల్ ప్రాంతం, లంచీల రాకపోకలు జరిగే ప్రాంతాలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన వివిధ అంశాలు, భవిష్యత్ నిర్వహణ, సంబంధిత సంస్థల సమన్వయం, ప్రాజెక్టు పరిసర ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రతినిధులు పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు దృష్టికి తీసుకువెళతామని తెలిపారు. అనంతరం ప్రజాప్రతినిధుల బృందం మార్గమధ్యంలో వివిధ ప్రాంతాలను సందర్శిస్తూ పోలవరం ప్రాజెక్టు ప్రాంతానికి తరలి వెళ్లి ప్రాజెక్టు నిర్మాణ పనులను పరిశీలించింది. ఈ యాత్రలో కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బిజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొండెవరం,ఎండపల్లిలో ఈగల్ పల్లెబాట




యు కొత్తపల్లి జూలై 17(జి ఎస్ బి వార్త )యు కొత్తపల్లి మండలం కొండెవరం గ్రామ పంచాయతీ లో శొంఠివారి పాకాలు మరియు ఎండపల్లి గ్రామాలలో నిర్వహించిన “ఈగల్ పల్లెబాట” కార్యక్రమంలో భాగంగా వి బి జి రామ్ జి ఉపాధి శ్రామికులుగా పనిచేస్తున్న కార్మికులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా ఈగల్ ఇన్‌స్పెక్టర్ జి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి గంజాయి, మత్తు పదార్థాలు మరియు ఇతర మాదకద్రవ్యాల వల్ల వ్యక్తులు, కుటుంబాలు, సమాజంపై కలిగే తీవ్ర ప్రభావాలను వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై అప్రమత్తంగాఉండాలని, మాదకద్రవ్యాల బారిన పడకుండా వారిని సరైన దారిలో నడిపించాలని సూచించారు. అలాగే, మాదకద్రవ్యాల అక్రమ రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని, మాదకద్రవ్యాల నిర్మూలనకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.కాకినాడ జిల్లా ఈగల్ ఇన్‌స్పెక్టర్ జి. వెంకటేశ్వరరావు,ఈగల్ సిబ్బంది ,ఎ పి ఓ కొండల రావు ,గ్రామ పెద్దలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రుద్రవారాహి అలంకరణలో కరప కాశీ వారాహి అమ్మవారు







కరప (జిఎస్ బి వార్త) : గుప్త నవరాత్రి వేడుకల్లో భాగంగా కరప మండలం కొరుపల్లిలోకాశీ వారహి అమ్మవారి కి గురువారం రెండవ రోజు రుద్రవారాహి అలంకరణ చేసి లక్ష కుంకుమ అభిషేకంనిర్వహించారు. ఆలయ ధర్మకర్త చిక్కాల దొరబాబు, సుబ్బారావు లు సుమారు 2వేల మంది మాలధారణ చేసిన భక్తులు కు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక ఏర్పాట్లు తో అమ్మవారి దర్శనం చేయిస్తున్నారు.

# జగన్ మెహన్ రెడ్డి తన రాజకీయకోసం పద్మనాభం ని కాపుల నుండి దూరం చేసారు.



కరప (జిఎస్ బి వార్త) : ఆనాడు జగన్ మెహన్ రెడ్డి తన రాజకీయకోసం పద్మనాభం ని కాపుల నుండి దూరం చేసారు. మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కి , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో సంప్రదించి అధికార లాంచనలతో గౌరవం గా సాగనంపలని చుస్తే దాన్ని కూడా రాజకీయం చేసి దూరం చేసారని జనసేన రాష్ట్ర నాయకులు బోగిరెడ్డి గంగాధర్ దూయబట్టారు. గురువారం వేలేకర్ల తో మాటాడుతూ ఇది రాజకీయ కక్షా? లేక సంస్కారహీనతా? చనిపోయిన వ్యక్తికి ఇచ్చే కనీస గౌరవం కూడా తెలియని వీళ్ళను ఏమనాలి? ఒక వ్యక్తి మరణించినప్పుడు శత్రువులైనా సరే విభేదాలు పక్కన పెట్టి గౌరవించడం మన సంస్కృతి. అలాంటిది, ముద్రగడ కి ప్రభుత్వం అధికార లాంఛనాలతో స్టేట్ హానర్స్ అంత్యక్రియలు జరుపుతుంటే మధ్యలో ఈ వైసిపి నాయకులకు, కార్యకర్తలకు వచ్చిన నొప్పేంటి? అధికార లాంఛనం అంటే అది కేవలం ఒక విధి కాదన్నారు. పద్మనాభం సమాజానికి చేసిన సేవలకు, ఆయన జీవితానికి ప్రభుత్వం, ప్రజలు ఇచ్చే అంతిమ గౌరవంఅన్నారు. అలాంటి పవిత్రమైన సమయాన్ని కూడా రాజకీయం చేస్తూ, అంతిమ గౌరవ వందనం సమర్పించే పోలీసులను, ఆ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించిన వీరిని ఏమని సంబోధించాలి? రాజకీయ ఉన్మాదులా? కనీస మానవత్వం లేని మనుషులా? లేక శవాల మీద పేలాలు ఏరుకునే రకాలా? రాజకీయాల్లో విభేదాలు ఉండొచ్చు, కానీ చనిపోయిన వ్యక్తి అంత్యక్రియల వద్ద కూడా ఇలాంటి దిగజారుడు ప్రవర్తన ప్రదర్శించడం అత్యంత హేయం. ఇలాంటి వికృత చేష్టలు సమాజానికి ఏ విధమైన సందేశాన్ని ఇస్తున్నాయి? తక్షణమే ఇలాంటి సంస్కారహీనమైన ప్రవర్తనను ప్రజానికంహొహొఖండించాల్సిన అవసరం ఉందన్నారు.

# ఎంఈవో- 2 గా సత్యవాణి భాధ్యతలు

పెద్దాపురం, జూలై 16, జి ఎస్ బి వార్త : పెద్దాపురం మండల నూతన విద్యా శాఖాధికారిణి – 2 గా ఎం సత్యవాణి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది ఆమెను మర్యాదపూర్వకంగా కలుసుకుని, పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎంఈఓ సత్యవాణి మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయులు, సిబ్బంది అందరి సహకారంతో పెద్దాపురం మండల విద్యా రంగాన్ని ఉన్నత స్థానంలో నిలబెడతానని ఆమె అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సత్యవాణి ని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, హెచ్ ఎం లు కలిసి అభినందించారు.



# యూసీఈకేను ప్రపంచ స్థాయి విద్యాసంస్థగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలి

**మూడు రోజులుగా ఓక్ జూబ్లీ వేడుకలు**






కాకినాడ, (జిఎస్ బి వార్త ) : కాకినాడ జేఎన్టీయూకేలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఓక్ జూబ్లీ వేడుకలు గురువారం ఘనంగా ముగిశాయి. వేడుకల చివరి రోజైన జూలై 16న “ప్రపంచ స్థాయి విద్యాసంస్థగా యూసీఈకే రూపాంతరంలో పూర్వ విద్యార్థుల పాత్ర” అనే అంశంపై వ్యూహాత్మక సమావేశాలు నిర్వహించారు. ప్రారంభ సమావేశానికి పద్మశ్రీ డా. ఎం.వై.ఎస్.ప్రసాద్, పద్మశ్రీ డా.బి.వి.ఆర్.మోహన్ రెడ్డి, పద్మభూషణ్ డా.కె.ఐ.వరప్రసాద్ రెడ్డి విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. యూసీఈకే ప్రిన్సిపాల్ ప్రొ. కె. పద్మరాజు సభకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జేఎన్టీయూకే ఉపకులపతి ప్రొ.సి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ మాట్లాడుతూ, విశ్వవిద్యాలయ అభివృద్ధికి పరిశోధన అత్యంత కీలకమని పేర్కొన్నారు. పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న విద్యాసంస్థకుతాము చదువుకున్న విద్యాసంస్థకు తిరిగి సేవలందిస్తూ విజ్ఞాన సంపద, అనుభవాన్ని పంచుకోవడం ద్వారా యూసీఈకేను ప్రపంచ స్థాయి విద్యాసంస్థగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పద్మశ్రీ డా.ఎం.వై.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ, ప్రతి ఇంజినీర్లో నైపుణ్యం, జట్టుగా పనిచేసే సామర్థ్యం, అనుభవం, నిబద్ధత వంటి లక్షణాలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న నూతన మార్పులను ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ, శాస్త్రీయ దృక్పథంతో సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. పద్మశ్రీ డా.బి.వి.ఆర్.మోహన్ రెడ్డి మాట్లాడుతూ, భవిష్యత్తు సాంకేతికత ఆధారంగానే నిర్మితమవుతుందని, విజయాన్ని నిర్ణయించేది వ్యక్తి నేపథ్యం కాదని, అభిరుచి (ప్యాషన్) అని పేర్కొన్నారు. విద్యార్థులు, మార్పులకు అనుగుణంగా మలుచుకునే సామర్థ్యం, నిజాయితీ, పట్టుదల, నిరంతర అధ్యయనాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే విద్య, ఆవిష్కరణలు, పరిశోధన–అభివృద్ధి (ఆ ర్ ఒడి ), పారిశ్రామికవేత్తల సృష్టి (ఇంట్రెప్రెనేర్షిప్ ) కీలకమని పేర్కొన్నారు. విద్యార్థి కేంద్రిత అనుభవాత్మక అభ్యాసానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని, పరిశోధనలకు మరింత నిధులు కేటాయించడంతో పాటు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అన్ని విద్యాసంస్థలకు విస్తరించాలని సూచించారు. స్టార్టప్లను ప్రోత్సహించడం ద్వారా పారిశ్రామిక సంస్కృతిని పెంపొందించాలని, సాహసోపేత నిర్ణయాలు తీసుకునే ధైర్యమే దేశాన్ని ఉత్పాదకత వైపు నడిపిస్తుందని అన్నారు. పద్మభూషణ్ డా.కె.ఐ.వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, ఇంజినీరింగ్ విద్యలో విలువలు, నాయకత్వ లక్షణాలను భాగం చేయాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశ నిర్మాణంలో సంస్కృతి, వారసత్వం, సంప్రదాయాలకు సముచిత స్థానం కల్పించాలని పేర్కొన్నారు. పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న విద్యాసంస్థకుతోడ్పడటమే కాకుండా సమాజ సేవలోనూ ముందుండాలని పిలుపునిచ్చారు. దేశంలో పరిశోధనకు మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని, పరిశోధన మరియు అభివృద్ధి రంగాల్లో పెట్టుబడులు పెంచాలని సూచించారు. కొరియా జీడీపీ –56%, చైనా జీడీపీ –36%, కాగా భారతదేశం జీడీపీ –6% మాత్రమే.కొరియా, చైనా వంటి దేశాలు స్థూల దేశీయోత్పత్తిలో పరిశోధనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని, భారతదేశం కూడా ఆ దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మధ్యాహ్నం నిర్వహించిన బృంద చర్చల్లో “సంస్థాభివృద్ధి మరియు రూపాంతరంలో వ్యూహాత్మక భాగస్వాములుగా పూర్వ విద్యార్థులు”, “పూర్వ విద్యార్థుల భాగస్వామ్యంతో విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి మరియు విజయసాధన”, “పూర్వ విద్యార్థుల నాయకత్వంలో పరిశ్రమ–విద్యాసంస్థల భాగస్వామ్య బలోపేతం” అనే అంశాలపై నిపుణులు చర్చించారు.

# గంజాయి నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించిన కాకినాడ జిల్లా పోలీసులు

ప్రత్తిపాడు(జిఎస్ బి వార్త) ప్రజలను మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడడం, గంజాయి సాగు, రవాణా, విక్రయం, వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించడం లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా గురువారం ప్రత్తిపాడు పోలీసు స్టేషన్ సబ్–ఇన్‌స్పెక్టర్ శ్రీమతి లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో గంజాయి నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. లక్ష్మీకాంతం మాట్లాడుతూ గంజాయి వంటి మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని తెలిపారు. గంజాయి సాగు, రవాణా, విక్రయం, నిల్వ, వినియోగం చట్టరీత్యా శిక్షార్హమైన నేరాలని, ఇటువంటి కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. గ్రామాల్లో గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీసు స్టేషన్ కు లేదా ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు కాల్ చేసి పోలీసులకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని, గంజాయి నిర్మూలనలో ప్రజల సహకారం అత్యంత కీలకమని ఆమె పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సులో స్టేషన్ సిబ్బంది, ఈగల్ అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.



# సినీ కబుర్లు

## ప్రియాంక చోప్రా-నిక్ జోనాస్ మధ్య వారధి మరిదేనా?




గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా – అమెరికన్ పాప్ సింగర్ నిక్ జోనాస్ జోడీ సినీ ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన జంటలలో ఒకటి. ఇద్దరి ప్రేమ ప్రయాణం ఎలా? మొదలైందో తెలుసుకోవాలని అభిమానులు ఎంతో కాలంగా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా పదేళ్ల క్రితం నాటి వారి పరిచయం.. ఆ తొలి సందేశానికి సంబం ధించిన ఆసక్తికర విషయాలను నిక్ జోనాస్ స్వయంగా పంచుకున్నారు. ఇద్దరి ప్రేమకథ వెనుక ఉన్న అసలైన క్యూపిడ్ ఎవరో తెలిస్తే ? అంతా ఆశ్చర్యపోక తప్పదు. అది మరెవరో కాదు. నిక్ సోదరుడు కెవిన్ జోనాస్. ఇద్దరి మధ్య బంధాన్ని ఏర్పరచడంలో కెవిన్ వారధిగా నిలిచారు. ఓ వ్యక్తిగత సంభాషణలో భాగంగా సోషల్ మీడియా ద్వారా నిక్ పంపిన ఆ తొలి సందేశం ఇద్దరి మధ్య ఉన్నతమైన బంధానికి దారితీస్తుందని అప్పట్లో ఎవరూ ఊహించి ఉండరు. నిక్ జోనాస్ పంపిన ఆ మొదటి మెసేజ్ ఎంతటి ప్రభావాన్ని చూపిందంటే? ఒక పరిచయంతో మొదలై ఆ తర్వాత పెళ్లి పీటల వరకు దారితీసింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు సెలబ్రిటీల మధ్య దూరాన్ని ఎలా తగ్గిస్తాయో? చెప్పడానికి వీరిద్దరి ఉదాహరణే . ఒక చిన్న సందేశం రెండు వేర్వేరు సంస్కృతుల వ్యక్తులను ఎలా ఏకం చేస్తుందో? వీరి ప్రయాణం తెలియజేస్తుంది. ప్రియాంక – నిక్ జోనాస్ ప్రేమకథ ఒక సెలబ్రిటీల కథలా కాకుండా? రెండు మనసుల కలయికగా అభిమానుల మనసుల్లో నిలిచిపోయింది. కెవిన్ జోనాస్ మధ్యవర్తిత్వం వహించి ఇద్దరిని కలపడం వెనుక ఉన్న ఉద్దేశం, వారికి ఒకరిపై ఒకరికి ఉన్న పరస్పర గౌరవాన్ని పెంచింది. ఈ విషయాన్ని బహిరంగపరచడం ద్వారా నిక్ తన సోదరుడి పట్ల ఉన్న కృతజ్ఞతను కూడా చాటుకున్నారు. ప్రస్తుతం ఈ దంపతులు వైవాహిక జీవితం ఎంతో సంతోషంగా సాగిపోతుంది. పబ్లిక్ ఈవెంట్లలో కూడా ఒకరికొకరు తోడుగా నిలుస్తున్నారు. చాశ్రీంశీ =ఘుః – హీరో అవ్వాలనే తొందర లేదట! వారి మధ్య ఉన్న కెమిస్ట్రీ .. పరస్పర అవగాహన చూస్తుంటే? పదేళ్ల క్రితం నాటి ఆ చిన్న మెసేజ్ వారి జీవితాన్ని ఎంతలా మార్చేసిందో? అర్థమవుతుంది. ఇద్దరి కెరీర్లు వేర్వేరు రంగాల్లో ఉన్నప్పటికీ కుటుంబ బాధ్యతలను పంచుకుంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. వీరి ప్రేమకథ సోషల్ మీడియా వేదికల ద్వారా ఏర్పడే సంబంధాల గురించి కొత్త కోణాన్ని పరిచయం చేస్తుంది. ఒక సరైన నిర్ణయం ..యు సరైన సమయంలో పంపిన ఒక చిన్న సందేశం జీవితాంతం తోడుగా ఉండే బంధాన్ని ఎలా సృష్టిస్తుందో? ప్రియాంక – నిక్ జంట నిరూపించింది. వీరు ఎంచుకున్న మార్గం నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

## లెనిన్ మండే టెస్ట్.. ఇది పరిస్థితి




సినిమా ఏదైనా సరే మొదటి వీకెండ్ ముగిసిన తర్వాత సోమవారం రోజు ఎలాంటి హోల్డ్ చూపిస్తుందనేదే అసలైన మ్యాటర్. బాక్సాఫీస్ దగ్గర లాంగ్ రన్ ఉండాలా లేదా అనేది ఈ మండే టెస్ట్ మీదే ఆధారపడి ఉంటుంది. అక్కినేని అఖిల్ లేటెస్ట్ మూవీ లెనిన్ విషయంలో కూడా ఆడియన్స్ లో ఇదే ఆసక్తి కనిపించింది. ఈ క్రమంలోనే చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో ఒక కొత్త పోస్టర్ వదిలి ఫుల్ బజ్ క్రియేట్ చేసే పనిలో పడింది. విడుదలైనప్పటి నుండి డీసెంట్ టాక్ తో నడుస్తున్న ఈ రూరల్ యాక్షన్ డ్రామా కాస్త క్రిటికల్ అయిన నాలుగో రోజు కూడా గట్టిగానే నిలబడినట్లు మేకర్స్ పోస్టర్ ద్వారా క్లారిటీ ఇచ్చారు. కేవలం నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా 67.2 కోట్ల రూపాయల గ్రాస్ వసూళ్లు దాటినట్లు మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. వర్కింగ్ డే అయిన సోమవారం నాడు కూడా రెస్పాన్స్ బాగుండటంతో ఈ వీక్ మొత్తం సినిమా సేఫ్ జోన్ లో రన్ అయ్యే ఛాన్స్ ఉందని టీమ్ భావిస్తోంది వీకెండ్ తర్వాత కలెక్షన్స్ డ్రాప్ అవుతాయనే కామెంట్స్ కు ఈ పోస్టర్ తో ఒక రకంగా ఫుల్ స్టాప్ పెట్టినట్లు అయింది. సోషల్ మీడియాలో రకరకాల నంబర్స్ తిరుగుతున్న టైమ్ లో, మేకర్స్ స్వయంగా అఫీషియల్ ఫిగర్స్ తో ముందుకు రావడం సినిమాపై ఉన్న బజ్ ను మరింత పెంచింది. వసూళ్ల విషయంలో ట్రేడ్ లెక్కలు ఎలా ఉన్నా, నాలుగో రోజు కూడా ఈ రేంజ్ లో గ్రాస్ రావడం ఫ్యాన్స్ లో కొత్త జోష్ నింపింది. థియేటర్ల దగ్గర సినిమా వైబ్ ఇంకా తగ్గలేదని మేకర్స్ మరింత బజ్ పెంచే ప్రయత్నం చేస్తున్నారు. మొదటి మూడు రోజులు ఫ్యామిలీ ఆడియన్స్, మాస్ క్లాస్ అనే తేడా లేకుండా థియేటర్లకు రావడం సినిమాకు ప్లస్ పాయింట్ అయింది. అయితే వీకెండ్ హడావుడి అయిపోయిన తర్వాత కూడా హోల్డ్ బాగుందని మేకర్స్ చెబుతున్నారు. టికెట్ బుకింగ్స్ లో పెద్దగా డ్రాప్స్ కనిపించకుండా సోమవారం నాడు కూడా రన్ కొనసాగడం బట్టి చూస్తే, పబ్లిక్ లో ఉన్న స్ట్రాంగ్ మౌత్ టాక్ సినిమాను గట్టిగానే డ్రైవ్ చేస్తోందని అర్థం చేసుకోవచ్చు. మురళీ కిశోర్ అబ్బురు డైరెక్షన్ లో వచ్చిన ఈ పీరియాడిక్ రివెంజ్ డ్రామాలో అఖిల్ మేకోవర్ తో పాటు యాక్షన్ ఎపిసోడ్స్ ఆడియన్స్ కు కనెక్ట్ అయ్యాయి. హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే స్క్రీన్ ప్రెజెన్స్, తమన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఈ సినిమాకు కావాల్సిన సపోర్ట్ అందించాయి. నాగార్జున, నాగవంశీ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం ప్రొడక్షన్ వాల్యూస్ పరంగా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా రిచ్ గా తెరకెక్కించారు. ఈ నాలుగు రోజుల వసూళ్ల ట్రెండ్ చూస్తుంటే లెనిన్ రాబోయే రోజుల్లో మరిన్ని వసూళ్లు రాబట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొదటి నాలుగు రోజుల్లోనే 67.2 కోట్లు దాటినట్లు మేకర్స్ చెప్తున్న నేపథ్యంలో, రాబోయే సెకండ్ వీకెండ్ నాటికి ఈ నెంబర్ ఎక్కడికి చేరుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఇక లాంగ్ రన్ లో ఈ పీరియాడిక్ డ్రామా బాక్సాఫీస్ దగ్గర ఇంకెన్ని కొత్త రికార్డులను సెట్ చేస్తుందో వేచి చూడాలి.

## శ్రష్టి మళ్లీ సంచలన ఆరోపణలు..




టాలీవుడ్ కొరియోగ్రాఫర్స్, డ్యాన్సర్స్ అసోసియేషన్ లో కొనసాగుతున్న వివాదం రోజురోజుకూ కొత్త మలుపులు తిరుగుతోంది. ఇటీవల ఎన్నికల నిర్వహణ, అసోసియేషన్ వ్యవహారాలపై రెండు వర్గాల మధ్య విభేదాలు బయటపడిన నేపథ్యంలో ఇప్పుడు కొరియోగ్రాఫర్, డ్యాన్సర్ శ్రష్టి వర్మ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీశాయి. అసోసియేషన్ లో జరుగుతున్న పరిణామాలపై ఆమె స్పందిస్తూ పలు ఆరోపణలు చేశారు. దీంతో డ్యాన్స్ అసోసియేషన్ లో అసలేం జరుగుతోందనే చర్చ మరింత జోరందుకుంది. శ్రష్టి వర్మ మాట్లాడుతూ, అసోసియేషన్ లో అందరికీ ఒకే రూల్స్ వర్తించాలని అభిప్రాయపడ్డారు. "ట్రెజరరీ, సెక్రటరీ తప్పు చేస్తే యూనియన్ క్షేమం కోసం శిక్ష వేయాలి. కానీ ఈసీ మెంబర్స్ ఎక్కడ తప్పు చేశారో.. ఏం తప్పు చేశారో నాకు అర్థం కావడం లేదు. శేఖర్ మాస్టర్, బాబీ మాస్టర్ సహా చాలా మంది నిన్న వచ్చారు. వాళ్లందరికీ కక్ష ఉంటుందా? అందరికీ తిరగబడాలని ఉంటుందా? అంతా ఏం జరుగుతుందో చూస్తున్నారు. అందుకే ఫైట్ చేస్తున్నారు. రూల్స్ అందరికీ ఒకేలా ఉండాలి. ఈక్వాలిటీ చూపించాలి. మేం చెప్పినలాగే ఉండాలి.. మేం చెప్పేలా చేయాలి అనే ఓనర్ షిప్ చూపించడం వర్కౌట్ అవ్వదు. మేం డాన్సర్స్ మాత్రమే. బానిసలం కాదు" అంటూ స్పష్టం చేశారు. చాశ్రీంశీ =ఘుః – నిర్మాతలకు రిలీఫ్.. ప్రేక్షకులకు భారమా? "మాకు మాట్లాడే హక్కు ఉంది. మాస్టర్ లేదా ప్రెసిడెంట్ కు నచ్చేలా అన్నీ ఉండాలని అంటున్నారు. అది కరెక్ట్ కాదు. ఎవరైనా తప్పు చేయకపోతే రైజ్ చేయడం వారి హక్కు. ఇన్నేళ్లుగా ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పుడు కూడా అదే జరగాలని శేఖర్ మాస్టర్ తదితరులు రిక్వెస్ట్ చేస్తున్నారు. ఫెడరేషన్ అనేది పేరెంట్స్ వంటిది. ఫెడరేషన్ మాకు కావాలని రిక్వెస్ట్ చేస్తున్నాం. ఏడు కొండల అన్న తదితరులపై కొట్టేందుకు వచ్చారు. అంత ర్యాడ్ బిహేవియర్ చేయకూడదు. నేను కూడా చాలా ఏళ్లు లోపల దాచుకుని బయటపెట్టా" అని వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలతో అసోసియేషన్ లో సభ్యుల మధ్య డిస్టర్బన్స్ ఉందని మరోసారి అర్థమైంది. ఎన్నికల నిర్వహణలో క్రెడిబిలిటీ, నిబంధనల అమలు, సభ్యుల అభిప్రాయాలకు ప్రాధాన్యం వంటి అంశాలపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయని శ్రష్టి కామెంట్స్ ద్వారా తెలుస్తోంది. అంతేకాకుండా తనపై వ్యక్తిగతంగా కక్ష సాధిస్తున్నారని కూడా శ్రష్టి రీసెంట్ గా ఆరోపించారు. తాను బిగ్ బాస్ నుంచి వచ్చి, బీబీ జోడీ విన్నర్ గా నిలిచిన తర్వాత అసోసియేషన్ సభ్యురాలిగా సన్మానం చేయాలని అప్పటి సెక్రటరీ ప్రతిపాదించారని చెప్పారు. అయితే అప్పటి నుంచి పాత విషయాలను తీసుకొచ్చి తనను టార్గెట్ గా చేసుకుని అనేక వివాదాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. గతంలో తాను ఒక కేసు పెట్టిన కారణంగా కొందరు వ్యక్తిగత కక్ష పెంచుకున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అసోసియేషన్ లో కొనసాగుతున్న విభేదాలపై పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తుండగా, శ్రష్టి వర్మ కామెంట్స్ మరోసారి వివాదాన్ని హాట్ టాపిక్ గా మార్చాయి. మరి ఎన్నికల ప్రక్రియ, అసోసియేషన్ వ్యవహారాలు, సభ్యుల మధ్య నెలకొన్న విభేదాలపై ఫ్యూచర్ లో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## కల్కి డిబేట్: 'మహాభారతం' లో కర్ణుడు గొప్పా? అర్జునుడు గొప్పా?

నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన 'కల్కి 2898 AD' చిత్రం అద్భుతమైన దృశ్యకావ్యంగా ప్రశంసలు అందుకుని విజయం సాధించినా దాని క్లైమాక్స్ మాత్రం ఒక పెద్ద వివాదానికి తెరలేపింది. సినిమాలో ప్రభాస్ పోషించిన భైరవ పాత్ర అసలు రూపం 'కర్ణుడు' అని చూపించడం, అలాగే క్లైమాక్స్ యుద్ధంలో అర్జునుడి గాండీవాన్ని కర్ణుడి విల్లు మెరుపుతీగలా ఎదుర్కోవడం వంటి దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. అసలు పురాణేతిహాసాల గురించి పెద్దగా అవగాహన లేని నేటి తరం (జెన్ గ) ప్రేక్షకులలో కర్ణుడు, అర్జునుడి కంటే గొప్పవాడు! అనే ఒక తప్పుడు అవగాహనను, భ్రమను ఈ చిత్రం సృష్టించిందనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. సినిమాటిక్ లిబర్టీ పేరిట ఒక పాత్రను హీరోగా చూపించే క్రమంలో మరొక చారిత్రక వీరుడిని తక్కువ చేసి చూపించారనే ఆవేదన నెటిజన్లలో వ్యక్తమవుతోంది. అసలు మహాభారత ఇతిహాసాన్ని తటస్థంగా పరిశీలిస్తే.. యుద్ధ నైపుణ్యాల పరంగానూ, ధర్మ వర్తన పరంగానూ అర్జునుడే సర్వశ్రేష్ఠుడు అని స్పష్టమవుతుంది. మహాభారత యుద్ధానికి ముందే జరిగిన విరాట పర్వ ఉత్తర గోగ్రహణ యుద్ధంలో అర్జునుడు ఒక్కడే ఒంటరిగా భీష్మ, ద్రోణ, కృప, కర్ణ, అశ్వత్థామ వంటి మహామహులనందరినీ ఓడించి విజయం సాధించాడు. కర్ణుడు మహావీరుడే అయినా అనేక సందర్భాల్లో (ఉదాహరణకు ఘటోత్కచుడితో యుద్ధంలో ప్రాణభయంతో వాసవి శక్తిని ఉపయోగించడం, ద్రౌపదీ వస్త్రాపహరణాన్ని సమర్థించడం వంటివి) అతని నైతిక పతనం కనిపిస్తుంది. అర్జునుడు ఎల్లప్పుడూ ధర్మం పక్షాన నిలబడి.. శ్రీకృష్ణుడి మార్గదర్శకత్వంలో కర్తవ్యపాలన చేశాడు. కేవలం దానగుణం ఒక్కటే కర్ణుడిని గొప్పవాడిని చేయదు. ధర్మ స్థాపన కోసం పోరాడిన అర్జునుడే నిజమైన ఉత్తమ వీరుడు అని యువతరం గ్రహించాల్సిన అవసరం ఉంది. అసలు ప్రశ్న అది కాదు శ్రీకృష్ణుడే స్వయంగా కర్ణుడిని ఒక సందర్భంలో ప్రశంసించారు! అని నాగ్ అశ్విన్ స్పష్టం చేశారు. కానీ సినిమా విషయంలో అడుగుతున్న అసలు ప్రశ్న అది కాదు. కర్ణుడు, అశ్వత్థామ ఇద్దరూ ప్రతినాయకులైన'కౌరవుల' పక్షాన నిలిచి అకృత్యాలకు పాల్పడ్డారు.. అయినా ఈ సినిమాలో వారిని వీరులుగా చూపించారు. నాగ్ అశ్విన్ ఎప్పుడూ సమాధానం ఇవ్వని అసలు చర్చ ఇదే. బిబేక్ దేబ్రాయ్ అనువాదం ప్రామాణికమా? దర్శకుడు నాగ్ అశ్విన్ తన పాత్ర చిత్రణను సమర్థించుకుంటూ బిబేక్ దేబ్రాయ్ రాసిన ఇంగ్లీష్ అనువాదాన్ని చదవాలని సూచించారు. అసలు బిబేక్ దేబ్రాయ్ రాసిన మహాభారతం ప్రామాణికమేనా అంటే... అవును అనొచ్చు. అది అత్యంత విశ్వసనీయమైనది. ఎందుకంటే దేబ్రాయ్ గారు పూణేలోని 'భండార్కర్ ఓరియంటల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్' (BORI) సుదీర్ఘ పరిశోధనల అనంతరం రూపొందించిన 'క్రిటికల్ ఎడిషన్' ను ఆధారంగా చేసుకుని శ్లోకాల వారీగా దీనిని అనువదించారు. భారతదేశంలో అత్యంత ప్రామాణికంగా భావించే సంస్కృత మహాభారత ప్రతి ఇది. అయితే.. నాగ్ అశ్విన్ సూచించినట్లు ఈ ప్రామాణిక గ్రంథం ఎక్కడా కర్ణుడిని అర్జునుడి కంటే గొప్పవాడిగా ప్రాజెక్ట్ చేయలేదు. వేద వ్యాసుడు రాసిన మహాభారతం నుంచి చాలా విషయాలను దేబ్రాయ్ రాసిన పుస్తకం యథాతథంగా ఉంచింది. బిబేక్ దేబ్రాయ్ గ్రంథంలో కర్ణుడి




ప్రస్తావన ఎలా ఉంది? బిబేక్ దేబ్రాయ్ తన అనువాదంలో కర్ణుడిని ఒక అసాధారణ వీరుడిగా, దాతగా చూపిస్తూనే... అతనిలోని లోపాలను, అతను చేసిన తప్పులను ఎక్కడా దాచలేదు. దేబ్రాయ్ అనువాదంలో ద్రౌపదిని సభలోకి లాగినప్పుడు కర్ణుడు అన్న కర్కశమైన మాటలు.. అభిమన్యుడిని చుట్టుముట్టి చంపిన కుట్రలో భాగస్వామ్యం వహించడం వంటి చారిత్రక వాస్తవాలు యథాతథంగా ఉన్నాయి. బిబేక్ దేబ్రాయ్ తన రచనలో ఎక్కడా "కర్ణుడే అర్జునుడి కంటే గొప్పవాడు" అని రాయలేదు. నాగ్ అశ్విన్ తన సృజనాత్మక మార్పులకు ప్రామాణిక గ్రంథాన్ని రక్షణ కవచంగా వాడుకున్నారే తప్ప నిజానికి దేబ్రాయ్ అనువాదంలో కర్ణుడిని ఎక్కడా 'వైట్‌వాష్' (పాపాలను కడిగేయడం) చేయలేదు. అతడి తప్పులను, ఒప్పులను నిష్పాక్షికంగానే నమోదు చేశారు. హీరో అవ్వాలనే తొందర లేదట! సినిమాటిక్ లిబర్టీ వర్సెస్ చారిత్రక సత్యం: ఫిక్షన్ (కల్పిత కథలు) రాసేటప్పుడు... పురాణాల స్ఫూర్తితో పాత్రలను సృష్టించేటప్పుడు దర్శకుడికి సృజనాత్మక స్వేచ్ఛ ఉంటుంది. కానీ ఆ స్వేచ్ఛను సమర్థించుకోవడానికి ప్రామాణిక గ్రంథాలను తప్పుగా అన్వయించి మాట్లాడటం వివాదాలకు దారితీస్తుంది. నాగ్ అశ్విన్ తన కథకు అనుగుణంగా కర్ణుడి పాత్రకు ప్రాధాన్యత ఇచ్చుకోవచ్చు.. కానీ అది అసలు మహాభారత సత్యం కాదని ప్రేక్షకులు నేరుగా ప్రశ్నిస్తున్నారు. 'కల్కి 2' లోనైనా దర్శకుడు అర్జునుడి పాత్రకు తగిన గౌరవాన్ని ఇస్తూ.. సమతూకం పాటిస్తారని ఆశిద్దాం. కల్పిత పాత్రల వెనుక ఉన్న సినిమాటిక్ గ్లోరీని చూసి మురిసిపోకుండా... అసలైన ధర్మ మార్గాన్ని, వీరత్వాన్ని యువతరం మహాభారత గ్రంథాల ద్వారా తెలుసుకోవడమే దీనికి సరైన పరిష్కారం.

GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Massive Fire at Karur Garbage Dump, Burning for Last 5 Hours



Karur: A massive fire broke out at the garbage dump owned by the Karur City Municipal Corporation on Wednesday night. The fire reportedly broke out suddenly at around 8 pm, and the blaze spread rapidly across the mountain-like heap of accumulated waste, engulfing the area in thick smoke. The flames have been burning for more than five hours, spreading across huge piles of garbage and sending intense heat and thick smoke into the surrounding area. More than 20 personnel from the Karur Fire and Rescue Services are battling the blaze using three fire engines. Solid waste collected from all 48 wards under the Karur City Municipal Corporation is routinely dumped at the municipal garbage yard located near the Government Footwear Unit. Further details are awaited.

## India's 1st Hydrogen Train to Carry 2,600 Passengers



Hyderabad: Indian Railways is set to flag off India's first Hydrogen Fuel Cell Trainset, a train that generates its own electricity onboard using hydrogen, the cleanest fuel known. It produces near-zero emissions at the point of use. This milestone marks the latest chapter in the evolution of how Indian Railways has powered its trains, reflecting India's broader journey from coal and steam to cleaner, more sustainable sources of energy. Over the past 12 years, rapid electrification has significantly reduced dependence on imported diesel, paving the way for the next leap in clean rail mobility. Today, with over 99% of Broad Gauge routes electrified, Indian Railways is taking that journey a step further. Unlike conventional electric trains that draw power from overhead lines, the Hydrogen Fuel Cell Trainset generates electricity onboard through a chemical reaction between hydrogen and oxygen, with water vapour as its only by-product. In a sense, the train once again carries its own source of power, as steam and diesel locomotives once did. But instead of burning traditional fuels such as coal or diesel, hydrogen generates electricity inside the train using oxygen from the atmosphere, eliminating combustion and dependence on an external power supply. As electricity is generated onboard through clean hydrogen technology, the train represents the greenest form of rail propulsion, powering the future of sustainable mobility. To complement this advanced propulsion system, India has equipped the train with multi-layer safety systems capable of detecting hydrogen leaks, heat, flames and smoke. With an operational speed of 75 kmph on the Jind–Sonipat section and a design speed of 110 kmph, the train is not only safer but also faster on this 89 km route.

Most hydrogen passenger trains currently operating globally comprise only two or three coaches and are primarily deployed on short regional routes. In contrast, the Indian Railways trainset has been configured as a 10-coach passenger train with a capacity of around 2,600 passengers, demonstrating the scalability of hydrogen-powered rail transport for high-capacity passenger operations. But hydrogen is famously flammable, and that naturally raises a question in everyone's mind: is it safe to put thousands of passengers on a train running on a gas that can catch fire so easily? Here is a simple explanation of how the train works, and everything Indian Railways has done to make it safe.

Unlike conventional diesel locomotives that burn fuel to generate mechanical power, a hydrogen train carries a small power plant onboard in the form of a Proton Exchange Membrane (PEM) fuel cell. Hydrogen stored in the train's cylinders combines with oxygen from the surrounding air inside the fuel cell, producing electricity that powers the traction motors and turns the wheels. The only direct by-products of this electrochemical reaction are water vapour and heat. There is no combustion, no smoke and no tailpipe carbon emissions. In simple terms, the process is almost like magic: Hydrogen + Oxygen ? Electricity + Water Vapour ? The Train Moves. What appears to be magic is actually clean science at work, converting hydrogen directly into electricity inside the train. The only direct by-product is water vapour. There is no smoke or direct carbon emission, contributing to a greener Indian Railways. The train consists of two Hydrogen Driving Power Cars (DPCs) and eight Trailer Coaches (TCs). Each DPC houses fuel cells, lithium iron phosphate (LFP) batteries and hydrogen storage cylinders that work together to provide traction power while ensuring reliable operation under varying operating conditions. The two power cars, one at each end, produce 1,200 kW (1600 hp) of power per DPC, together enough to push the entire train up to 110 km/h. The Hydrogen Fuel Cell Powered Train will initially operate on the Jind–Sonipat section of Northern Railway, connecting Jind Junction, Gohana Junction and Sonipat while serving intermediate stations and proposed halts including Jind City, Pandu Pindara Junction, Lalit Khera Halt, Bhambhewa, Isapur Kheri Halt, Butane Halt, Khandrai Halt, Rabrah Halt, Lath Halt, Mohana, Barwasni Halt and Sonipat New. The route has been selected for demonstrating the operational viability, safety and reliability of hydrogen-powered passenger train services under regular operating conditions. The dedicated hydrogen storage, compression and dispensing facility established at Jind will support refuelling operations, creating India's first integrated hydrogen railway ecosystem. Where Does Hydrogen Come From? The Refuelling Station at Jind Just like a petrol pump or a CNG station, the train needs a place to refuel, and Indian Railways has established India's largest railway hydrogen refuelling facility for this purpose at Jind in Haryana. The facility operates in three stages. First, hydrogen is produced on site through electrolysis, in which water is split into hydrogen and oxygen using electricity at the green hydrogen plant, and is then stored safely in dedicated storage tanks. Second, the hydrogen is compressed to 500 bar, enabling a larger quantity to be stored in a smaller volume. Finally, it is dispensed through two independent hydrogen dispensers at a regulated pressure of 350 bar, allowing both Hydrogen Driving Power Cars to be refuelled simultaneously and reducing turnaround time.

## War, Economic Crisis Complicate Efforts To Protect Iran's Rich But Endangered Wildlife



Cairo : A few days after the U.S. and Israel launched a war on Iran, Reza Kiamarzi decided to trek into the mountains outside his home city of Isfahan in southern Iran. A veterinarian and researcher on birds of prey, his mission was to find nests of endangered falcons high up in the cliffs. The bombardment during the war on Iran earlier this year coincided with the breeding season for Iran's cherished Saker and red-naped Shaheen falcons, some of the fastest flying birds in the world. He knew of two nests near military bases that had been struck, and he wanted to know if the explosions, vibrations and noise affected birds laying eggs or raising chicks. "It's a long climb to the foot of the cliffs. And then we have to rock climb to reach the nests," Kiamarzi said. War and a deepening economic crisis are adding further challenges for conservationists trying to preserve Iran's rich but endangered wildlife. For years, they have struggled with climate crises that threaten the country's fragile biodiversity, as well as economic pressures from decades of international sanctions.

Around two and a half times the size of Texas, Iran boasts an astounding diversity of life in its wide range of climates. Northern areas along the Caspian Sea are heavily forested and wet, while the Persian Gulf coast is dry and hot. In between, the country straddles two large mountain ranges: the Zagros and Alborz. Iran lies in a critical corridor and stopover for migratory birds between Eurasia and Africa, lending conservation efforts international importance

At least 86 animal species in the country are at risk of extinction, including the Asiatic cheetah, Persian fallow deer, brown bear, leopard, black bear, Persian onager, the great bustard and various birds of prey, according to a 2024 report by Iran's Environment Department.

"It's a big question how much longer we and other conservation NGOs can keep working. We're waiting every moment to see what happens," said Iman Ebrahimi, founder of AvayeBoom, a conservation group based in Isfahan whose name is Persian for "The Earth's Cry."

This photo provided by AvayeBoom shows birdwatchers from the organization in the Parvar Protected Area, a mountainous region of northern Semnan province, Iran, during autumn 2025. (Mohammad Ali Agha Ebrahimi/AvayeBoom via AP) The war gave a shock to Iran's animal life Kiamarzi, the veterinarian, said he succeeded in finding the falcon's nests, and the birds were still present. But he is still assessing his findings to determine the impact of the bombing on the falcons.

Smugglers have been the chief cause of declining falcon populations in Iran. Before the war, Iran's crashing currency — which has lost over half its value in the past year — spurred an illicit trade in these prized hunting birds, which are sold to Arab Gulf clients paying in valuable foreign currency, he said. Ironically, in peacetime, military zones have been one of the few areas where falcons can breed safely. "It's a secure area no one dares get close to, not poachers and smugglers," he said. U.S.-based Iranian wildlife expert Jamshid Parchizadeh says he fears U.S. and Israeli airstrikes targeting military facilities in desert and mountain sites have harmed habitats critical to endangered cheetahs and other predators.

"These strikes in far-flung places are causing habitat degradation. Definitely this causes water and land pollution, soil contamination, destruction of land cover," he said.

Parchizadeh, an expert on Iran's large carnivores, studied the habitats and causes behind declining populations of Asiatic cheetahs, Persian leopards and the brown bear before leaving Iran in 2022. He now works at Michigan's Department of Fisheries and Wildlife.

"Bombing causes wildlife disturbance for the bears, the leopards who live in the mountains – and that animal forever leaves that area from fear," he said.

This photo provided by AvayeBoom shows members of the organization conducting a waterbird and shorebird census in wetlands near the Caspian Sea in Mazandaran province, Iran, in January 2026. (AvayeBoom via AP)

Even before the war, habitats were threatened

Iran's water-scarce climate is highly fragile, Parchizadeh said. In the past 20 years, Iran's population has grown from roughly 73 million to over 93 million people, piling further pressure on scant water sources afflicted by decades of mismanagement and yearslong drought.

With the war, access to key wildlife sites on islands in the Persian Gulf has become all but impossible. Despite a preliminary deal to end the war, the U.S. and Iran have continued to trade fire around the strategic area, which hosts Iran's critical oil and energy industries.

"Unfortunately, two of the most important islands of the Persian Gulf for biodiversity are small islands along Iran's key oil islands," said AvayeBoom's Ebrahimi. He pointed out there were reports an oil slick reached at least one site on the tiny uninhabited island of Shidvar, a critical breeding site for turtles and tens of thousands of birds. Iran has an active conservation movement

Historically, Iran's culture had a deep connection with its wildlife. Carpet-weaving and traditional arts often featured animal motifs like the Persian lion, which has not been seen in the country in over 70 years.

Iran was one of the first countries in the world to form an environmental protection agency and established its Environment Department a year after the U.S. opened its own agency in 1970. But restrictions on development in protected areas — which are typically in poorer, rural areas — have often spurred tensions with locals.

The Arjan protected area, a vast territory encompassing important wetlands in the southern province of Fars, was set aside in the 1970s for a project to reintroduce the Persian lion into the wild. But authorities abandoned the project after the 1979 Islamic Revolution. Residents of the village of Dasht-e Arjan complained that protection status was hampering the local economy, Ebrahimi said.

## దానిమ్మ రోజూ తింటే ఏమవుతుంది..? ఆరోగ్యానికి మంచిదా..?



దానిమ్మ పండు రుచికరమైనది మాత్రమే కాదు.. ఆరోగ్యానికి కూడా ఒక నిధి లాంటిది. దానిమ్మతో ఎన్నో అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు. దానిమ్మలో ఉండే యాంటీఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి ఒక వరం లాంటివి. అవి ధమనులలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది రక్తపోటును నియంత్రణలో ఉంచుతుంది. దానిమ్మను క్రమం తప్పకుండా తినడం వల్ల గుండెపోటు, స్ట్రోక్ వంటి గుండె జబ్బుల ప్రమాదం చాలా వరకు తగ్గుతుంది. దానిమ్మలో కనిపించే పాలీఫెనాల్స్ మెదడుకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. అవి మెదడు కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి. జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ముఖ్యంగా వయసు పెరుగుతున్న వారికి, దానిమ్మ వినియోగం అల్జీమర్స్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అనేక అధ్యయనాలు దానిమ్మలో క్యాన్సర్ నిరోధక లక్షణాలు ఉన్నాయని తెలిపాయి. దానిమ్మలో ఉండే కొన్ని ఎంజైమ్‌లు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా ప్రోస్టేట్, రొమ్ము క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో దానిమ్మ చాలా ప్రభావవంతంగా పరిగణించబడుతుంది. దానిమ్మ ఫైబర్ యొక్క అద్భుతమైన మూలం. ఫైబర్ సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యలను దూరంగా ఉంచుతుంది. కడుపును ఆరోగ్యంగా ఉంచుతుంది. మీకు ఏవైనా జీర్ణ సమస్యలు ఉంటే, దానిమ్మ తినడం మీకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. దానిమ్మ ఐరన్‌కు మంచి మూలం. రక్తహీనత ఉన్నవారికి.. అంటే రక్త లోపం ఉన్నవారికి దానిమ్మ చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సహాయపడుతుంది. బలహీనత, అలసటను తొలగిస్తుంది. దానిమ్మలో విటమిన్-సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షిస్తాయి. దానిమ్మను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మీ చర్మం యవ్వనంగా, ప్రకాశవంతంగా ఉంటుంది. ఇది ముడతలు, వృద్ధాప్య సంకేతాలను కూడా తగ్గిస్తుంది. మంచి ఆరోగ్య సంరక్షణ మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. మంచి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి.. తగిన చర్యలు తీసుకోవాలి. ఇది అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యల నుండి కూడా మిమ్మల్ని కాపాడుతుంది.

## మీ పిల్లలు టీవీ చూస్తూ తింటున్నారా..?



మీ పిల్లలు టీవీ చూస్తూ మాత్రమే తింటున్నారా..? అయితే జాగ్రత్త..! చాలా మంది తల్లిదండ్రులు చేసే ఈ పొరపాటు వల్ల పిల్లలు కార్టూన్‌లు, రైమ్‌లు చూస్తూ తింటే సులభం అవుతుందని భావిస్తారు. కానీ దాని వల్ల కలిగే నష్టాలు చాలా ఎక్కువ. డాక్టర్ కరుణ్య చెప్పిన దాని ప్రకారం.. ఈ అలవాటు పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఆకలి, తృప్తి తెలియదు.. స్క్రీన్ చూస్తూ తింటున్నప్పుడు, పిల్లలకు తాము ఎంత తింటున్నారో తెలియదు. దాని వల్ల ఎక్కువ తినేయడం లేదా సరిగా తినకపోవడం జరుగుతుంది. దీని వల్ల పోషకాహార లోపం, అధిక బరువు లాంటి సమస్యలు రావచ్చు.

స్వతంత్రంగా తినడం రాదు.. స్క్రీన్ మీద ఆధారపడి తినడం వల్ల పిల్లలు తమంతట తాముగా తినడం నేర్చుకోలేరు. ఇది వారి స్వతంత్రతను తగ్గిస్తుంది. జీర్ణక్రియ మందగిస్తుంది.. ఏకాగ్రత లేకుండా తినడం వల్ల పిల్లలు ఆహారాన్ని సరిగా నమలరు. దాని వల్ల జీర్ణక్రియ నెమ్మదిగా జరుగుతుంది.

కుటుంబానికి దూరం.. భోజన సమయం కుటుంబ సభ్యులందరూ కలిసి సంతోషంగా గడిపే సమయం. టీవీ, ఫోన్ వల్ల ఆ సమయం పోతుంది.

దీనికి పరిష్కారం ఏంటి..? స్క్రీన్ లేకుండా తినడం అలవాటు చేయండి.. ఇంట్లో భోజనానికి టీవీ, ఫోన్ లేకుండా ఒక రూల్ పెట్టుకోండి. అందరూ కలిసి తినండి.. కుటుంబమంతా కలిసి కూర్చుని కబుర్లు చెప్పుకుంటూ తినండి. ఆహారం గురించి చెప్పండి.. తిండి రంగులు, రుచులు, వాసనల గురించి పిల్లలతో మాట్లాడండి.

కథలు, పాటలు చెప్పండి.. స్క్రీన్ బదులు కథలు చెప్పడం, పాటలు పాడటం అలవాటు చేయండి. ఈ చిన్న మార్పులు పిల్లల మంచి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయి. డాక్టర్ కరుణ్య చెప్పిన ఈ చిట్కాలు పిల్లల ఆరోగ్యం, మనసుపై చాలా మంచి ప్రభావం చూపుతాయి.

## వైట్ రైస్ కాకుండా మిల్లెట్స్ తింటున్నారా..?



మధుమేహం, అధిక బరువు సమస్య కారణంగా ప్రస్తుతం చాలామంది వైట్ రైస్ బదులు మిల్లెట్స్ తీసుకుంటున్నారు. ముఖ్యంగా మార్కెట్లో రాగులు, జొన్నలు, సామలు, కొర్రలు, సజ్జలు, అరికెలు, ఊదలకు డిమాండ్ పెరిగింది. ఆరోగ్య నిపుణులు అభిప్రాయయం మేరకు ఈ మిల్లెట్స్ తినడం వల్ల బోలెడన్నీ లాభాలు ఉన్నాయని చెబుతున్నారు. మిల్లెట్స్‌లో ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉంటాయి. అందుకే ఇవి కొంచెం తిన్నా కూడా కడుపు నిండిన ఫీలింగ్ కలుగుతుంది. దీంతో బరువు పెరగకుండా కాపాడుకోవచ్చు. మిల్లెట్స్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అందువల్ల ఇవి తిన్నా కూడా రక్తంలో షుగర్ నెమ్మదిగా రిలీజ్ అవుతుంది. దీంతో డయాబెటిస్ ముప్పు నుంచి కాపాడుకోవచ్చు. మిల్లెట్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీర కణాలు డ్యామేజ్ కాకుండా కాపాడుతాయి. అలాగే క్యాన్సర్ కణాల పెరుగుదల అడ్డుకుంటాయి. తద్వారా క్యాన్సర్ ముప్పు నుంచి కాపాడుకోవచ్చు. మిల్లెట్స్‌లో ఫైబర్, హెల్తీ ఫ్యాట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తనాళాల్లోని చెడు కొలెస్ట్రాల్ కరిగించి గుండెకు, గుండె నుంచి అవయనాలకు రక్తప్రసరణ మెరుగుపరుస్తాయి. తద్వారా గుండె సంబంధ సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. మిల్లెట్స్‌లో కాల్షియం, ఐరన్ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి ఎముకల బలాన్ని పెంచుతాయి. దీంతో ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. మిల్లెట్స్‌లో సంపూర్ణ ఆరోగ్యానికి కావాల్సిన పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. తద్వారా అనేక రకాల ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుకోవచ్చు. మిల్లెట్స్‌లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, అజీర్ణం, గ్యాస్, ఎసిడిటీ వంటి జీర్ణ సంబంధ సమస్యలు రాకుండా కాపాడుతుంది. ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాస సంబంధ సమస్యలు ఉన్నవారు మిల్లెట్స్ తినడం చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీనిలోని పోషకాలు శ్వాస ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

## సాయంత్రం వేళ పెరుగు తింటున్నారా..?



పెరుగు అంటే ఇష్టపడని వారు చాలా తక్కువ మంది మాత్రమే ఉంటారు. నిజానికీ పెరుగు తినడం వల్ల ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పెరుగులో ప్రోటీన్స్, కాల్షియం, విటమిన్లు, మినరల్స్ ఇలా శరీరానికి అవసరమైన పోషకాలు ఎన్నో ఉన్నాయి. ఇవన్నీ కూడా ఎముకలకి చాలా మంచిది. అయితే, సాయంత్రం తర్వాత పెరుగు తినకూడని నిపుణులు చెబుతున్నారు. సాయంత్రం తరువాత పెరుగు తినడం వల్ల తొందరగా జీర్ణమవ్వదని చెబుతున్నారు. దీంతో అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సంబంధ సమస్యలు వస్తాయని అంటున్నారు. ఇంతకు ముందే జీర్ణ సమస్యలు ఉన్నవారు పెరుగు సాయంత్రం తినకపోవడమే మంచిదని సూచిస్తున్నారు. సాయంత్రం తర్వాత పెరుగు తింటే ముక్కు, గొంతులో శ్లేష్మం (మ్యూకస్) ఎక్కువగా ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అందుకే ఆస్తమా ఉన్నవారు పెరుగు తినకపోవడమే మంచిది. రాత్రిపూట పెరుగు తింటే శరీరంలో ఇంఫ్లమేషన్ సమస్య పెంచే అవకాశం ఉందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కీళ్లలో మంట, వాపు సమస్యలు ఏర్పడొచ్చు. సాయంత్రం లేదా రాత్రిపూట పెరుగు తినడం వల్ల కడుపు ఉబ్బరంగా ఉండి సరిగా నిద్రపట్టదు. దీంతో నిద్రలేమి సమస్య ఉత్పన్నమవుతుంది. పెరుగు తినడం వల్ల గొంతులో శ్లేష్మం ఉత్పత్తి అవుతుంది. ఇది దగ్గు సమస్యను పెంచుతుంది. దీంతో రాత్రిపూట దగ్గు ఎక్కువవుతుంది. అందుకే దగ్గు ఉంటే పెరుగు తినకపోవడమే మేలు. సాయంత్రం తర్వాత ఫ్రిజ్‌లో ఉంచిన పెరుగు తినడం ద్వారా నరాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఇది తలనొప్పికి కారణమవుతుంది. అందుకే రాత్రి పెరుగు తినకూడదు. సాయంత్రం తప్ప పెరుగు ఎప్పుడైనా తినొచ్చు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో లేదా లంచ్ సమయంలో పెరుగు తీసుకుంటే చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. పెరుగులో కాల్షియం, ప్రోటీన్ మెండుగా ఉంటాయి. ఇవి ఎముకలు, కండరాలను బలంగా ఉంచుతాయి. అలాగే జీర్ణ సమస్యలు దూరం చేస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. అందువల్ల పెరుగు రోజులో ఒకసారి తినడం మంచిది.

## వర్షాకాలంలో ఖర్జూరాలు తింటే ఏం జరుగుతుందో తెలుసా..?

వర్షాకాలంలో ఎదురయ్యే ఇన్ఫెక్షన్లు, ఇతర అనారోగ్యాలతో పోరాడే శక్తిని ఖర్జూరాలు శరీరానికి అందిస్తాయి. నిద్రలేమి సమస్యకు ఖర్జూరాలు మంచి మందుగా పని చేస్తాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వర్షాకాలంలో ఖర్జూరాలు తినటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది..ఖర్జూరాల్లో పీచు అధికంగా ఉంటుంది.. మలబద్ధకం, ఎసిడిటీ వంటి జీర్ణ సంబంధిత సమస్యలకు చెక్ పెడుతుంది. ఖర్జూరాలను తినడం వల్ల శరీరంలోని అనవసర కొవ్వుల్ని కరిగించి, చక్కటి శరీరాకృతిని మనకు అందిస్తుంది. ఖర్జూరంలో కాల్షియం, ఫాస్ఫరస్ ఉంటాయి. ఇవి ఎముకలను బలంగా ఉంచుతాయి. ఖర్జూరాలు రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సహాయపడతాయి. శరీరానికి శక్తిని అందిస్తాయి. ఇది నిద్ర రుగ్మతలను తొలగిస్తుంది. అలెర్జీలతో పోరాడటానికి సహాయపడుతుంది. ఖర్జూరాలు ఇన్ఫెక్షన్లతో పోరాడి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. మలబద్ధకం, ఆమ్లత్వం వంటి సమస్యలలో కూడా ఉపశమనం కలిగిస్తాయి. నెలసరి సమయంలో ఖర్జూరాలు తీసుకోవడం వల్ల అటు ఆరోగ్యంతో పాటు ఇటు నెలసరి నొప్పుల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తిని పెంచే శక్తి ఖర్జూరాలకు ఉందని పలు అధ్యయనాల్లో రుజువైంది. ప్రసవానికి దగ్గరలో ఉన్న మహిళలు ఖర్జూరం తినడం వల్ల సుఖప్రసవం జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఏ వయసు వారైనా సరే.. పరగడుపున ఖర్జూరాలను తీసుకోవచ్చునని నిపుణులు చెబుతున్నారు. ప్రతి రోజు మూడు ఖర్జూరాలు తినడం వల్ల ఆరోగ్యపరంగా బోలెడన్ని ప్రయోజనాలు చేకూరతాయని నిపుణులు చెబుతున్నారు. ఖర్జూరంలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. వీటిలో ఫైబర్, ప్రోటీన్, పొటాషియం, మెగ్నీషియం, కాపర్ వంటి మూలకాలు లభిస్తాయి. వర్షాకాలంలో జీర్ణ సమస్యలు ఎక్కువగా వస్తాయి. జీర్ణ సమస్యలను దూరం చేసుకునేందుకు ఖర్జూరం తినడం ఉత్తమం. ఖర్జూరంలోని ఫైబర్ ఆహారం అరుగుదలను ప్రోత్సహిస్తుంది.

## కాకినాడలో ఈ నెల 18న ఇస్కాన్ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర



కాకినాడ సిటీ జూలై 16 జి ఎస్ బి వార్త : ఈ నెల 18వ తేదీన కాకినాడలో ఇస్కాన్ ఆధ్వర్యంలో పూరీ జగన్నాథ్ రథయాత్రను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు కాకినాడ ఇస్కాన్ అధ్యక్షుడు అనంత శేష దాస్ తెలిపారు. గురువారం సాయంత్రం కాకినాడ సూర్యకళా మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ యాత్రకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. రథయాత్ర మధ్యాహ్నం 3:00 గంటలకు భానుగుడి అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద రథయాత్ర ప్రారంభమవుతుంది. ఈ యాత్ర మెయిన్ రోడ్డు, గోల్డ్ మార్కెట్, దేవాలయం వీధి మీదుగా బాలాజీ చెరువు వరకు అక్కడినుండి నుండి బయలుదేరి సాయంత్రం 6:30 గంటలకు సూర్యకళా మందిరానికి రథయాత్ర చేరుకుంటుంది. రథయాత్ర ముగిసిన అనంతరం సూర్యకళా మందిరంలో జగన్నాథ వైభవంపై ప్రత్యేక ప్రవచనం, సంకీర్తన, హారతి కార్యక్రమాలు ఉంటాయని అనంత శేష దాస్ వివరించారు. అనంతరం రాత్రి 8:30 గంటల నుండి 9:00 గంటల వరకు భక్తులకు మహాప్రసాద వితరణ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్నాథ ప్రసాదం అత్యంత పవిత్రమైనదని, దానికి ఎంగిలి భేదం లేదని, ఎవరైనా స్వీకరించవచ్చని తెలిపారు. ఇస్కాన్ సంస్థ తరపున ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు 600 రథయాత్రలను విజయవంతంగా నిర్వహించామని ఆయన గుర్తుచేశారు. కాకినాడలో జరగబోయే ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో భక్తులందరూ భారీ సంఖ్యలో పాల్గొని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఫ్రూటీ కుమార్ సేవలు చిరస్మరణీయం

### వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న



కాకినాడ సిటీ జూలై 16 జి ఎస్ బి వార్త : క్రమశిక్షణ, అంకితభావంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి దివంగత రాగిరెడ్డి వెంకట జయరాం కుమార్ (ఫ్రూటీ కుమార్) అందించిన సేవలు చిరస్మరణీయమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ నగర అధ్యక్షురాలు, మాజీ మేయర్ సుంకర శివప్రసన్న అన్నారు. మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం కాకినాడలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన రాగిరెడ్డి కుమార్ జయంతి వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివప్రసన్న మాట్లాడుతూ, ప్రజల మధ్యే ఉంటూ కార్యకర్తలకు అండగా నిలిచి, ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు పార్టీ పటిష్టత కోసం ఫ్రూటీ కుమార్ విశేషంగా కృషి చేశారని కొనియాడారు. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసే నాయకులు అరుదని, ఫ్రూటీ కుమార్ లాంటి నాయకుడు లేకపోవడం పార్టీకి తీరని లోటని ఆమె పేర్కొన్నారు. జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు రాగిరెడ్డి అరుణ్ కుమార్ మాట్లాడుతూ, రాగిరెడ్డి కుమార్ సేవలను చిరస్థాయిగా గుర్తుంచుకునేలా ప్రతి ఏడాది సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఫ్రూటీ కుమార్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి మరింత అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ అబ్దుల్ బషీరుద్దీన్, నగర మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖలీద్, మాజీ కార్పొరేటర్లు సంఘాని నందన్, పేర్ల జోగారావు, బొర్రా రమణ, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ హేమంత్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు భాష, నాయకులు చిక్కాల సుధాకర్, ఇరుసుమళ్ల విష్ణు, రాష్ట్ర ప్రచార కమిటీ ఉపాధ్యక్షుడు రావూరి వెంకటేశ్వరరావుతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరిడమ్మ అమ్మవారికి బంగారు ఆభరణాలు అందజేత



పెద్దాపురం, జూలై 16, జి ఎస్ బి వార్త : పెద్దాపురం మరిడమ్మ అమ్మవారికి గురువారం దాతలు బంగారు ఆభరణాలు విరాళంగా అందజేశారు. పెద్దాపురం వాస్తవ్యులు లింగం వెంకట శేషగిరి రావు పేరుతో పడాల సత్యనారాయణ అమ్మవారికి బంగారు కళ్ళు, బంగారు కనురెప్పలు, బంగారు బొట్టును ఆలయ కార్యనిర్వాహణాధికారిణి, దేవాదాయ సహాయ కమిషనర్ కె విజయలక్ష్మి కి అందజేశారు. అలాగే పెద్దాపురం వాస్తవ్యులు డిఇఇ రంగనాథ్ పాకెట్ సైజు అమ్మవారి ఫోటోలు 2100 కాపీలను భక్తులకు పంపిణీ చేసేందుకు గానూ ఆలయ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు ఆలయ పండితులచే ఆశీర్వచనం అందించి ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు,ప్రజావసరాల స్థల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి:

### జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్




కాకినాడ, జూలై 16:(జిఎస్ బి వార్త) ప్రభుత్వ ప్రాధాన్యత అవసరాల దృష్ట్యా జిల్లాలో వివిధ ప్రభుత్వ భవనాలు, ప్రజా ఉపయోగకర నిర్మాణాలకు సంబంధించిన స్థల సేకరణ ప్రక్రియను అత్యంత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని వివిధ మండలాల తహసిల్దార్ల తో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ కార్యాలయం నుండి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ,ప్రతిపాదనలపై మండలాల వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చేప దుతున్న వివిధ నిర్మా ణాలకు స్థల సేకరణలో ఎలాంటి ఆలస్యం జరగ కూడదని స్పష్టం చేశారు. వచ్చే గురువారశీ నాటికి ప్రతిపాదనలు కలెక్టరేట్ కు సమర్పించాలని ఆదేశించారు.. న్యాయశాఖ భవనాలు,అధికారుల నివాస క్వార్టర్లు, ప్రభుత్వ ఆసుప త్రులు,నర్సింగ్ హోమ్‌లు, ప్రభుత్వ కళా శాలలు, రైతు బజార్ల తో పాటు(ఎస్.డ బ్ల్యూ.పి. సి) ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలు (ఎస్.టి.పి) మురుగునీటి శుద్ధి ప్లాంట్లు) నిర్మాణాల కొరకు భూములను గుర్తించి, నివేదికలను,ప్రతిపాదనల ను త్వరితగతిన సమ ర్పించాలని ఆదేశించారు. జిల్లా లోని ప్రతి అసెంబ్లీ నియోజక వర్గం లో పశుసం వర్ధక శాఖ ఆధ్వర్యంలో గోశాలల నిర్మాణం కోసం విధిగా 50 సెంట్ల భూమిని కేటాయించి,సేకరించాలన్నా రు. జిల్లావ్యాప్తంగా 58 పంచా యతీలలో ఎస్.డబ్ల్యూ. పి.సి షెడ్ల నిర్మాణానికి, అలాగే ఆరు వ్యూహాత్మక ప్రాంతాలలో (ఎఫ్.ఎస్.టి. పి)మల వ్యర్థాల శు ద్దీకరణ ప్లాంట్లు షెడ్ల నిర్మాణానికి స్థలాలను త్వరగా సేకరిం చాలన్నారు.భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎలక్ట్రానిక్ వాహనాల జుంఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు కోసం జాతీయ రహదారి వెంబడి తగిన స్థలాలను గుర్తించాలన్నారు. కమ్యూనికేషన్ వైద్యం గురించి ప్రస్తావిస్తూ జిల్లాలో నెట్‌వర్క్ సౌకర్యాలను మెరుగు పరిచేందుకు ఆరు ప్రాంతాలలో బీఎస్ఎన్ఎల్ (దీూచీూ) టవర్ల ఏర్పా టుకు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేం దుకు జిల్లా వ్యాప్తంగా 20 ప్రదేశాలలో హెల్త్ క్లినిక్‌ల ఏర్పాటుకు అవసరమైన స్థలాల సేకరణను త్వరిత గతిన పూర్తి చేయాలన్నా రు. ప్రభుత్వ ప్రాధాన్యత రంగాలకు సంబంధించిన ఈ భూసేకరణ ప్రక్రియపై తహసిల్దార్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అధిగ మిస్తూ వేగంగా ప్రతిపాద నలు సిద్ధం చేయాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించా రు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారులు డాక్టర్ టీ.తిప్పేనాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రియ, సంబంధిత శాఖల ఉన్న తాధికారులు పాల్గొన్నారు.

# రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ 8వ బోర్డు సమావేశం



రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) : రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ 8వ బోర్డు సమావేశం గురువారం రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ కాన్ఫరెన్స్ హాల్లో రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రుడా పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల విస్తరణ, పెండింగ్ ప్రతిపాదనలపై సమగ్రంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ, రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో సమతుల్య అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజలకు మెరుగైన పట్టణ మౌలిక వసతులు కల్పించే ప్రతి ప్రతిపాదనను వేగంగా అమలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను ప్రాధాన్యతతో పూర్తి చేయడంతో పాటు భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. శాసనసభ్యుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, రాజమహేంద్రవరం నగర అభివృద్ధికి దీర్ఘకాలిక ప్రణాళికలు అవసరమని పేర్కొన్నారు. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా బొబ్బిలంక--కడియం బైపాస్ రహదారి ప్రతిపాదనను త్వరితగతిన ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అలాగే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రికెట్ స్టేడియం నిర్మాణానికి తూర్పు రైల్వే స్టేషన్ సమీపంలో భూమి కేటాయింపును పరిశీలించాలని ప్రతిపాదించారు. శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ, ముప్పిడి వెంకటేశ్వరరావు తమ తమ నియోజకవర్గాల్లో రుడా నిధులతో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను సమావేశంలో వివరించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రుడా వైస్ ఛైర్‌పర్సన్, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ, లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇందుకోసం ఆటోక్యాడ్ పరిజ్ఞానం కలిగిన ఇంజినీరింగ్ విద్యార్థులు, ఇతర అర్హులైన వ్యక్తులను తాత్కాలికంగా నియమించి స్టైపెండ్ చెల్లించేందుకు బోర్డు ఆమోదం తెలిపిందన్నారు. అలాగే అనుమతులు లేకుండా అభివృద్ధి చేసిన లేఅవుట్లను గుర్తించి, సంబంధిత పంచాయతీ కార్యదర్శుల ద్వారా వివరాలు సేకరించి నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.సమావేశంలో శెట్టిబలిజ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ కుడిపూడి సత్తిబాబు, రుడా బోర్డు సభ్యులు, వివిధ శాఖల ప్రత్యేక ఆహ్వానితులు, రుడా సెక్రటరీ, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాయిర్ (కొబ్బరి పీచు) పరిశ్రమల అభివృద్ధిపై రెండు రోజుల అవగాహన సదస్సు




అమలాపురం (జిఎస్ బి వార్త) : స్థానిక యువత, పారిశ్రామికవేత్తలు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్

అమలాపురం/ముమ్మిడివరం జూలై 16,2026 జిల్లాలో కొబ్బరి పీచు (కాయిర్) ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, స్థానిక యువత, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఈ అవకాశాలను వినియోగించుకుని కొత్త పరిశ్రమలను స్థాపించాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. కాయిర్ పరిశ్రమల అభివృద్ధి, ఉ పాధి అవకాశాల విస్తరణ, స్థానిక పారిశ్రామికవేత్తల్లో అవగాహన పెంపొందించడం, నూతన పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం అందించడం లక్ష్యంగా జిల్లాలో రెండు రోజుల కాయిర్ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మీవీజు ఆంధ్రప్రదేశ్ స్ట్రాటజిక్ టెక్నికల్ పార్టనర్ ఠ ఎక్స్టర్నల్ కన్సల్టెంట్ అజిత్ ముత్తె, ఖచీణూ కాయిర్ కన్సల్టెంట్ మరియు కోయంబత్తూర్ కాయిర్ బోర్డు మాజీ సభ్యులు ఎస్.కె. గౌతమన్, శ్రీ శ్రీ ప్లాంట్, హైదరాబాద్ సీఈఓ ఎన్. రావు, కేరళ కాయిర్ డెవలప్మెంట్ ప్రతినిధులు, కాయిర్ బోర్డు అధికారులు, వివిధ పరిశోధనా సంస్థల నిపుణులు పాల్గొని తమ అనుభవాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని పంచుకున్నారు. వ్యవసాయ శాఖ వివరాల ప్రకారం జిల్లాలో లక్ష ఎకరాలకు పైగా కొబ్బరి తోటలు ఉండగా, ఏటా సుమారు 40 వేల మెట్రిక్ టన్నుల కాయిర్ పిత్ ఉ త్పత్తి అవుతోంది. అయితే ప్రస్తుతం ఇందులో 10 శాతం కంటే తక్కువ మాత్రమే వినియోగంలో ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ సహజ వనరులను సమర్థవంతంగా వినియోగించి విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రైతులు, పారిశ్రామికవేత్తలకు ఆదాయం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ హిత ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో కాయిర్ ఆధారిత ఉ త్పత్తులకు విశేష అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. కాయిర్ వుడ్, కాయిర్ పిత్ వంటి ఉత్పత్తులకు విదేశీ మార్కెట్లలో మంచి ఆదరణ ఉందని, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా కాయిర్ ఉత్పత్తుల వినియోగాన్ని మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో కాయిర్ పరిశ్రమలు విజయవంతంగా అభివృద్ధి చెందాయని, ముఖ్యంగా కేరళలో ఈ పరిశ్రమకు సంవత్సరాలకు పైగా చరిత్ర ఉందని గుర్తుచేశారు. అదే తరహాలో మన జిల్లాలో కూడా కాయిర్ పరిశ్రమల అభివృద్ధికి అనుకూల వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలు కేవలం కాయిర్ దారం తయారీతో పరిమితం కాకుండా విలువ ఆధారిత కాయిర్ ఉత్పత్తుల తయారీ వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. రాబోయే మూడు నెలల్లో జిల్లాలో కనీసం 20 నుంచి 30 కొత్త మీవీజు కాయిర్ పరిశ్రమలను ఏర్పాటు చేయడం లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తోందని తెలిపారు. ఇందుకోసం అవసరమైన భూమి కేటాయింపులు, మౌలిక సదుపాయాలు, సంబంధిత శాఖల సహకారం అందించేందుకు జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రెండు రోజుల సదస్సులో కాయిర్ పరిశ్రమల స్థాపన, యంత్రాల ఎంపిక, నిర్వహణ, మార్కెటింగ్ అవకాశాలు, ఆర్థిక సహాయం, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు తదితర అంశాలపై నిపుణులు సమగ్ర అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. జిల్లాలోని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, యువత, స్వయం సహాయక సంఘాల సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిపుణులతో ప్రత్యక్షంగా చర్చించి పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ కోరారు.

కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు

అజిత్ ముత్తె -- స్ట్రాటజిక్ టెక్నికల్ పార్టనర్ ఠ ఎక్స్టర్నల్ కన్సల్టెంట్, మీవీజు ఆంధ్రప్రదేశ్.

– ఎస్.కె. గౌతమన్ -- ఖచీణూ కాయిర్ కన్సల్టెంట్, కోయంబత్తూర్ కాయిర్ బోర్డు మాజీ సభ్యులు.

– ఎన్. రావు -- సీఈఓ, శ్రీ శ్రీ ప్లాంట్, హైదరాబాద్.

– కేరళ కాయిర్ డెవలప్మెంట్ ప్రతినిధులు, కాయిర్ బోర్డు అధికారులు, వివిధ పరిశోధనా సంస్థల నిపుణులు. – జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సత్యదేవున్ని దర్శించిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్



అన్నవరం, (జి ఎస్ బి వార్త), జులై – 16 : శంఖవరం మండలం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి రత్నగిరికి గురువారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్,మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కుటుంబ సభ్యులతో విచ్చేసారు. ఆలయం వద్ద ఆయనకు ఆలయాధికారులు, అర్చకులు ఘనస్వాగతం పలుకగా ఈసందర్బంగా ఆయన సత్యదేవుని వ్రతం ఆచరించి, ప్రధానాలయంలో సత్యదేవున్ని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆస్థాన వేధ పండితులు వీరికి వేధాశీర్వచనం గావించగా, వైయస్సార్సీపీ నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీ కృష్ణంరాజు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ను మర్యాదపూర్వకంగా కలసి సత్యదేవుని ఫొటో, ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ గంటా విష్ణు, సీనియర్ అసిస్టెంట్ ఎం ఎల్ గణపతి,వైయస్సార్సీపీ స్థానిక ఎంపీటీసీ దడాల సతీష్, తాటిపాక కృష్ణ,మాజీ వార్డు సభ్యులు గంపల సత్తిబాబు,మాజీ ఉప సర్పంచ్ బొబ్బిలి వెంకన్నబాబు, పలివెల కొండలరావు తదితరులు ఉన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని పరామర్శించిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్



హైదరాబాద్ (జిఎస్ బి వార్త) : కుడి భుజానికి శస్త్ర చికిత్స చేయించున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పరామర్శించారు. గవర్నర్ గురువారం ఉదయం హైదరాబాద్ లోని పవన్ కళ్యాణ్ నివాసానికి విచ్చేశారు. ఆయనతో మాట్లాడి శస్త్ర చికిత్స అనంతరం ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య నిపుణుల సూచనలు పాటించాలని చెప్పారు. త్వరగా కోలుకుని, సంపూర్ణ ఆరోగ్యంతో విధుల్లోకి రావాలని ఆకాంక్షించారు. పవన్ కళ్యాణ్ లైబ్రరీ తిలకించిన జస్టిస్ అబ్దుల్ నజీర్. పవన్ కళ్యాణ్ స్వగృహంలో ఉన్న లైబ్రరీని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తిలకించారు. లైబ్రరీలోని పలు పుస్తకాలను పరిశీలించారు. ప్రఖ్యాత రచయితలు, స్కాలర్స్, విశ్లేషకులు, పబ్లిక్ పాలసీ మేకర్స్ రాసిన పుస్తకాలు పరిశీలించారు. వాటి గురించి పవన్ కళ్యాణ్ తో ఆసక్తిగా చర్చించారు. పవన్ కళ్యాణ్ కోరడంతో ఓ పుస్తకంపై జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆటోగ్రాఫ్ చేశారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఎంతో ఆప్యాయతతో వచ్చి పరామర్శించినందుకు పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# పూరీ జగన్నాథ రథయాత్రలో తొక్కిసలాట.. ఒకరు మృతి, 100 మందికి పైగా గాయాలు



ఒడిశాలోని పూరీలో గురువారం జరిగిన ప్రపంచ ప్రసిద్ధ జగన్నాథ రథయాత్రలో తొక్కిసలాట చోటు చేసుకుంది. భారీగా తరలివచ్చిన భక్తుల కారణంగా గ్రాండ్ రోడ్ (బడా దండా) ప్రాంతంలో తీవ్ర రద్దీ నెలకొంది. ఈ క్రమంలో తొక్కిసలాటలాంటి పరిస్థితులు ఏర్పడడంతో వందలాది మంది భక్తులు అస్వస్థతకు గురయ్యారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఒకరు మృతి చెందగా, సుమారు 100 మందికి పైగా గాయాలు అయినట్లు తెలుస్తోంది. అత్యవసర సహాయక బృందాలు వెంటనే స్పందించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి చికిత్స కోసం ఆసుపత్రులకు పంపించాయి. స్థానిక వర్గాల సమాచారం ప్రకారం.. ఈ ఘటనలో ఒక భక్తుడు మృతి చెందినట్లు సమాచారం. ఊపిరాడక స్పృహ కోల్పోయిన అతడిని వెంటనే పూరీ జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలుస్తోంది. అయితే ఈ మరణంపై ఇప్పటివరకు అధికారుల నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఘటన సమాచారం అందుకున్న ప్రత్యేక సహాయక బృందం , పోలీసులు, వైద్య సిబ్బంది వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. రద్దీ ప్రాంతంలో చిక్కుకున్న భక్తులను బయటకు తీసుకువచ్చి వైద్య సేవలు అందించారు. పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు గ్రాండ్ రోడ్‌లో జనసమూహాన్ని నియంత్రించేందుకు అదనపు భద్రతా బలగాలను మోహరించారు. భక్తులు సురక్షితంగా రథయాత్రను వీక్షించేలా అధికారులు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా, జగన్నాథ రథయాత్ర గురువారం సంప్రదాయబద్ధంగా ప్రారంభమైంది. 12వ శతాబ్దానికి చెందిన శ్రీ జగన్నాథ ఆలయం నుంచి గుండిచా ఆలయం వరకు జరిగే ఈ వార్షిక మహోత్సవాన్ని వీక్షించేందుకు దేశ విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు పూరీకి చేరుకున్నారు. గంటల మోతలు, శంఖారావాల మధ్య చక్రరాజ సుదర్శనుడిని ముందుగా ఆలయం నుంచి బయటకు తీసుకువచ్చి సుభద్రాదేవి రథంపై ప్రతిష్ఠించారు. తర్వాత సుభద్రాదేవి విగ్రహాన్ని సంప్రదాయ 'శూన్య పహండి' వేడుకలో రథం వద్దకు తీసుకువచ్చారు. అనంతరం బలభద్రుడు, చివరగా జగన్నాథ స్వామి విగ్రహాలను ఆలయం నుంచి బయటకు తీసుకురాగానే భక్తులు "జై జగన్నాథ్" నినాదాలతో గ్రాండ్ రోడ్‌ను మార్మోగించారు. అయితే భారీ జనసందోహం కారణంగా ఏర్పడిన రద్దీ ఈసారి రథయాత్రలో ఆందోళనకర పరిస్థితులకు దారితీసింది.

# ముద్రగడ మృతి రాజకీయం చేయడం తగదు

### ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




కాకినాడ సిటీ జూలై 16 జి ఎస్ బి వార్త : మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం అంత్యక్రియలు సందర్భంగా వైసీపీ అధినేత వైయస్ జగన్, పార్టీ నేతలు రాజకీయడం చేయడం తగదని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆగ్రహం వ్యక్తం చేసారు. గురువారం సాయంత్రం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముద్రగడ హైదరాబాద్ లో జగన్ ఇంటి దగ్గరలో నాలుగు వారాలు పాటు ఉన్నప్పటికీ పరామర్శకు ఎందుకు వెళ్లలేదో చెప్పాలన్నారు.ఆసుపత్రిలో ఇబ్బందిగా ఉంటుందని వెళ్లలేదని చెప్పడం సిగ్గుచేటు అని విమర్శించారు. గతంలో తాను వైసీపీలో ఉండగా అనేక సార్లు, జగన్ తాను కలిసి అనేక చోట్లకు వెళ్ళామని స్పష్టం చేసారు. తాను వైసీపీలోకి వెళ్ళినప్పుడు ముద్రగడ కూడా బాధపడ్డారని, జగన్ అపాయింట్ మెంట్ కోసం గంటలు తరబడి వేచి ఉండాలని తనకు చెప్పారని అన్నారు. టీడీపీ ప్రభుత్వం ముద్రగడను అణగదొక్కాలని చూసిందని సాక్షిలో విశ్లేషణలు చేస్తున్నారని మండి పడ్డారు. 1983 లో ఎమ్మెల్యేగా,1994 లో ఎంపీగా అవకాశం ఇచ్చారని అన్నారు. ఆ సమయంలో కీలకమైన ఎక్సైజ్ శాఖ ఇచ్చారని చెప్పారు.అనంతరం చంద్రబాబు హయాంలో ఎంపీగా ఐదేళ్లు ఉ న్నారని గుర్తు చేసారు. చంద్రబాబు ఇబ్బంది పెడితే ఐదేళ్లు పదవులలో ఉండరు కదా అనీ మాజీ సీఎం జగన్ ను, వైసీపీ నేతలను ప్రశ్నించారు. వాళ్లకు మీడియా ఉంది కదా అనీ అసత్య ఆరోపణలు చేస్తూ, ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. నేను చెప్పేవన్నీ నిజాలేనని, కాదని జగన్ నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమేనని సవాల్ విసిరారు. జగన్ కు మనుష్యులపై కన్నా రాజకీయం చేయడమే ఎక్కువ ఇష్టమని అన్నారు. ముద్రగడ అంత్యక్రియలు బుధవారం జరుగుతాయని తెలిసి కూడా, భీమవరం పర్యటనకు వెళ్లడం ఏమిటని ప్రశ్నించారు. ముద్రగడ పద్మనాభం అనేక సార్లు ఆయనకు నచ్చక పార్టీల నుంచి వెళ్ళారే తప్ప, ఆయనను ఎవరు పంపలేదని వివరించారు. ఆయనను పార్టీ, పదవులు నుంచి పంపే దమ్ము, ధైర్యం రాష్ట్రంలో ఎవరికి లేదని చెప్పారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.